# మనం

f t i /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
25-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 170
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, ఆదివారం, తిథి : సప్తమి తె.12.25 వరకు, నక్షత్రం: పుబ్బ, ఉ : 10.11 వరకు, వర్జ్యం: సా.06.09-07.55 వరకు, దుర్ముహూర్తం: ఉ.05.05-05.57 వరకు, రాహుకాలం: సా.05.12-06.49 వరకు


## రష్యాకు కొత్త అధ్యక్షుడు

మాస్కోను చుట్టుముట్టిన ఆర్మీ

రష్యాలో పుతిన్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటు..

ప్రతీకారం తప్పదంటూ వాగ్నర్ గ్రూప్ వార్నింగ్..



2

త్వరలో

# భూహక్కు పత్రాలు పంపిణీ

రెండో దశ భూ హక్కు పథకానికి అంతా సిద్ధం

సెప్టెంబర్ 30 నాటికి 2వేల గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి

రాళ్ళు పాతి, భూహక్కు పత్రాలు పంపిణీ పూర్తి చేయాలి

గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలు పూర్తి

డిసెంబరు నెలాఖరుకు వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం పూర్తి

జగనన్నకు చెబుదాం కింద వచ్చే అర్జీకేతర ఫిర్యాదుల సత్వర పరిష్కారం

జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశంలో సిఎస్ జవహర్ రెడ్డి



**విజయవాడ, జూన్ 24 (మనం న్యూస్):** రాష్ట్రంలో రెండవ దశ భూములు రీసర్వే చేపట్టిన 2వేల గ్రామాల్లో సెప్టెంబరు 30 నాటికి రీసర్వేను పూర్తి చేసి సరిహద్దు రాళ్ళు పాతడంతో పాటు భూహక్కు పత్రాలు పంపిణీని పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. జగనన్న భూహక్కు, రీసర్వే, ప్రయారిటీ భవనాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సియం ముఖ్య సలహాదారు అజయ్ కల్లాంతో కలిసి సిఎస్ వీడియో సమావేశం నిర్వహించారు. అజెండాలో తొలుత భూహక్కు భూముల

..మిగతా 2లో

కొత్త సబ్ డిస్ట్రిక్టుల ఏర్పాటుపై ప్రభుత్వం నోటిఫికేషన్

2





## ముగిసిన ప్రధాని అమెరికా పర్యటన

రెండ్రోజుల కోసం ఈజిప్టు చేరుకున్న మోడీ


ఘనంగా స్వాగతించిన దేశ ప్రధాని మోస్తఫా మడ్‌బౌలీ

26 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలి సారిగా

ద్వైపాక్షిక చర్చల కోసం ఈజిప్టులో పర్యటన

**న్యూఢిల్లీ, జూన్ 24 :** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈజిప్టు చేరుకున్నారు. ఈజిప్టు రాజధాని అయిన కైరోలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. మోదీని ఆహ్వానించేందుకు ఆ దేశ ప్రధాని మోస్తఫా మడ్‌బౌలీ విమానాశ్రయానికి వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. 1997 తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీ తొలిసారిగా ఈజిప్టులో పర్యటిస్తున్నారు. దాదాపు 26 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలి సారిగా ద్వైపాక్షిక చర్చల కోసం ఈజిప్టులో పర్యటిస్తున్నారు. 2023 గణతంత్ర వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అదబెల్ ఫత్తా ఎల్‌సిసి ముఖ్య అతిథిగా హాజరైన విషయం

..మిగతా 2లో



ప్రతిపక్షాల ఐక్యవేదికలో

## మనస్పర్థలు

ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ సంకోచిస్తోందన్న ఆప్

కలిసి అడుగులు వేయలేమని వెల్లడి

సీపీఎం ఉంటే మేం రామంటున్న దీదీ

కేరళలో కాంగ్రెస్‌తోనే ఫైట్ అన్న సీపీఎం

బీజేపీని గద్దె దించాలనే (ప్రతిపక్షాల కూటమి

2

## రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొస్తాం



అధికారంలోకి రాగానే శాంతిభద్రతలకు పెద్దపీట

రాష్ట్రంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగాయి

గంజాయి మాఫియాలో రాష్ట్రం నెంబర్ వన్‌లో ఉంది

నెల్లూరు జిల్లా యువగళం పాదయాత్రలో లోకేశ్

**నెల్లూరు, జూన్ 24 (మనం న్యూస్):** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, టిడిపి అధికారంలోకి రాగానే వాటిని సరిచేస్తామని టిడిపి నేత లోకేష్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఒక్క నిమిషంలో లా అండ్ ఆర్డర్ సెట్ రైట్ చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ తమ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. వైసీపీ నేతలపై వైసీపీ నేతలే దాడులు చేసుకునే విచిత్రమైన పరిస్థితి నెలకొందన్నారు. దాడులు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు, గంజాయి మాఫియాలో నెంబర్ వన్‌లో ఉన్నామని లోకేష్ పేర్కొన్నారు. వీటిని కఠినంగా

..మిగతా 2లో

## బాబుతో పొత్తుంటుందని మేము చెప్పామా?

అమిత్‌షాతో భేటీ తరువాత చంద్రబాబు చెప్పాడా

అమిత్‌షాను చంద్రబాబు కలిసినంత మాత్రాన ఊహించుకుంటారా?

మేము వైసిపికి వ్యతిరేకమని వేరుగా చెప్పాలా

టీడీపీ, బీజేపీ పొత్తు వార్తలపై బీజేపీ అధ్యక్షులు సోమువీర్రాజు



**విజయవాడ, జూన్ 24 (మనం న్యూస్):** అమిత్‌షాతో బాబు కలిసినంత మాత్రాన పొత్తులు ఉన్నట్టుగా ఊహించుకుంటే ఎలా అని టీడీపీ, బీజేపీ పొత్తుకు సంబంధించి వస్తున్న వార్తలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు

..మిగతా 2లో



మణిపూర్ అల్లర్లపై

## అఖిలపక్ష సమావేశం..

అమిత్‌షా నాలుగు రోజుల పాటు హింసాత్మక రాష్ట్రాన్ని సందర్శించారు

శాంతిని తిరిగి తీసుకురావడానికే ప్రయత్నం : అమిత్ షా

2



## ప్రాజెక్టులపై చర్చిద్దాం రా

లోకేశ్‌కు అనిల్ కుమార్ సవాల్

**నెల్లూరు, జూన్ 24 (మనం న్యూస్):** టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రపై ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర కాదని.. అదో విహారయాత్ర అని వ్యాఖ్యలు చేశారు. జగన్ పాదయాత్ర చేస్తే ఉదయం నుంచి రాత్రి వరకు చేశారన్నారు. సాయంత్రం 4 గంటలకు కాసేపు నడిచి లోకేష్ కాలయాపన చేస్తున్నారని అన్నారు. లోకేష్ మాట్లాడే ముందు భాష నేర్చుకోవాలని హితవుపలికారు. 'లోకేష్‌కు నిజంగా దమ్ముంటే జిల్లాలో అభివృద్ధిపై చర్చకి రావాలి. సమయం, వేదిక నీ ఇష్టం.. ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎవరి హయాంలో జరిగాయో తెలుసా? జిల్లాలో పెన్నానదిపై సంగం, నెల్లూరు బ్యారేజీలు ఎవరు పూర్తి చేశారో

..మిగతా 2లో

## గ్లాస్ గుర్తు రిజర్వ్



జనసేన గాజు గ్లాస్ గుర్తుకు రాష్ట్ర పార్టీగా గుర్తింపు

ఇక రాష్ట్ర ఎన్నికల సంఘం గాజు గ్లాస్‌ను గుర్తించినందున

కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే విధానాన్ని అవలంభించనుంది

రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి

కేఆర్ బీహెచ్ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ

వివరాలు..2లో



## బాలుడిపై దాడి..

## బోనులో చిక్కిన చిరుత

చిరుత బందీ కావడంతో భక్తులకు ఊరట

**తిరుమల, జూన్ 24 (మనం న్యూస్):** తిరుమల అలిపిరి నడక మార్గంలో ఏడో మైలు వద్ద మూడేండ్ల బాలుడిపై దాడిచేసిన చిరుతపులి బోనులో చిక్కింది. దాడి అనంతరం చిరుతను పట్టుకోవడానికి అధికారులు నడక దారిలో రెండు బోన్లు, 150 ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో శుక్రవారం రాత్రి 10.45 గంటల సమయంలో చిరుతపులి బోనులో చిక్కిందని అధికారులు తెలిపారు. దానికి ఏడాదిన్నర వయసు ఉంటుందని చెప్పారు. అయితే ఒక్కరోజులోనే చిరుతను బంధించడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు. గురువారం రాత్రి తిరుమల నడక మార్గంలోని

..మిగతా 2లో

### మంచిమాట

మండుతున్న చెట్టు మీద
ఏ పక్షి వారం అలాగే
కోపంతో రగిలిపోయే
వాడికి
సుఖసంతోషాలు
ఎన్నడూ ఉండవు

శుభోదయం

## రష్యాకు కొత్త అధ్యక్షుడు

మాస్కో, జూన్ 24 : రష్యా.. ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం భారీ నష్టాన్ని మిగిల్చింది.. ఇరు దేశాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తమైన ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మరో వార్నింగ్ వచ్చింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.. ప్రైవేట్ మిలిటరీ సేవలు అందించే 'వాగ్నర్' బృందం.. పుతిన్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు రెడీ అయిందని రష్యన్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో పుతిన్ వర్గంలో ప్రకంపనలు సిద్ధమయ్యాయని.. ముమ్ముందు జరగబోయే పరిణామాలపై సైన్యం సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. వాగ్నర్‌ఫైటర్స్.. ప్రైవేట్‌మిలిటరీ బృందానికి అధిపతి అయిన యెవ్జెనీ ప్రిగోజిన్.. రష్యా రక్షణ శాఖ, ప్రభుత్వ తీరుపై కొన్ని రోజులుగా అసంతృప్తిగా ఉన్నారు. యుద్ధం పేరుతో రక్షణ శాఖ తన దళంలోని చాలా మందిని హతమార్చిందని, దీనికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని ప్రిగోజిన్ శపథం చేశారు. తమ దారికి అడ్డొచ్చిన వారిని ఉపేక్షించబోమని.. రష్యా సైనిక నాయకత్వాన్ని కూల్చివేసేందుకు చివరికి వెళతానని శనివారం ప్రతిజ్ఞ చేసారు వాగ్నెర్ మెర్సెనరీ గ్రూప్ అధిపతి.. తన మనుషులపై దాడులు చేశాడని.. అందుకు ప్రతీకారం దప్పదంటూ హెచ్చరించారు. గత సంవత్సరం ఉక్రెయిన్లో దాడి ప్రారంభమైనప్పటి నుండి వారు చాలా చేశారని.. అందుకు, మా మార్గంలో ఉన్న ప్రతిదాన్ని మేము నాశనం చేస్తాము అని అతను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్కు అత్యంత సాహసోపేతమైన సవాలును జోడించారు. ఆ తర్వాత రష్యా సైనిక హెలికాప్టర్ను తన బలగాలు కూల్చివేసినట్లు పేర్కొన్నాడు. ఒక హెలికాప్టర్ ఇప్పుడే పౌరుల కాలమ్ వద్ద కాల్పులు జరిపింది. దానిని పిఎంసి వాగ్నర్ యూనిట్లు కూల్చివేసా యి అని అతను చెప్పారు.. రష్యా దాడికి నాయకత్వం వహించిన తన బలగాలు దక్షిణ రష్యాలోని రోస్టోవ్లోకి ప్రవేశించాయన్నారు. అయితే దీనిని ప్రభుత్వ వర్గాలు ధృవీకరించలేదు. మేము ముందు కు వెళ్తున్నాము.. ముగింపు వరకు చేరుకుంటాం అని 62 ఏళ్ల యవ్జెనీ ప్రిగోజిన్ ఒక ఆడియో సందేశంలో తెలపడం రష్యాలో కల కలం రేపింది. అయితే, ఆడియో విడుదల అనంతరం.. రష్యా ప్రాసిక్యూటర్ జనరల్ అతను సాయుధ తిరుగుబాటు కోసం విచారణలో ఉన్నాడంటూ పేర్కొన్నారు. దీంతో మాస్కోలో అధికారులు భద్రతా చర్యలను కఠినతరం చేశారు. క్లిష్టమైన సౌకర్యాలు పటిష్ట రక్షణలో ఉంచారని దీంతోపాటు దేశంలో హైఅలర్ట్ ప్రకటించారని టాస్ వార్తా సంస్థ నివేదించింది. అంతటా భారీ ఎత్తున బలగాలు మోహరించడంతోపాటు తాజా పరిస్థితులపై పుతిన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## మణిపూర్ అల్లర్లపై అఖిలపక్ష సమావేశం..

న్యూఢిల్లీ, జూన్ 24 : మణిపూర్లో నెల రోజులుగా సాగుతున్న అల్లర్లపై కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. అమిత్షా అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హింసకు అడ్డుకట్ట వేసి, శాంతిని నెలకొల్పడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా దేశంలోని వివిధ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే మణిపూర్లో గత 50రోజులుగా హింస యధేచ్ఛగా కొనసాగుతోందని, ఇంత ఆలస్యంగా ఎందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని కేంద్ర హోంశాఖను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించనున్నారు. వైసీపీ తరఫున ఎంపీ గురుమూర్తి బీఆర్ఎస్ తరఫున మాజీ ఎంపీ వినోద్, శివసేన తరఫున ప్రియాంకాచతుర్వేది, ఆర్జేడీ తరఫున మనోజ్ కుమార్ ఝా సహా ఇతర పార్టీల నుంచి పలువురు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, మణిపూర్లో మే 3న ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. తెగల మధ్య మొదలైన ఈ వైరం తారాస్థాయికి చేరడంతో సైనిక బలగాలు, పోలీసులు రంగంలోకి దిగి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మరోవైపు ఈ అల్లర్ల కారణంగా ఇప్పటివరకు 98 మంది మృతిచెందగా భారీగా ఆస్తి నష్టం జరిగింది. అంతకముందు హోంమంత్రి అమిత్ షా స్వయంగా అల్లర్లకు కారణమైన తెగల మధ్య సంధి కుదిర్చే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోగా అల్లర్లు మళ్లీ మొదలయ్యాయి.

ఢిల్లీలో సమావేశం ముగిసిన తర్వాత బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విలేకరులతో మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో సమావేశానికి హాజరైన అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశాయని, అమిత్ షా మణిపూర్ పర్యటన యొక్క అపూర్వ స్వభావాన్ని ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిరోజూ వివరిస్తున్నామని అమిత్ షా చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, చొరబాటును అరికట్టడానికి మయన్మార్ సరిహద్దులో 10 కి.మీ కంచె ఏర్పాటు చేయబడింది మరియు అదనపు చర్యలు అమలు చేయబడుతున్నాయి. చొరబడిన వారిలో చాలా మంది యువకులు తమ ఆయుధాలను స్వచ్ఛందంగా స్థానిక పోలీసులకు అప్పగించారు. మేము వివిధ రాజకీయ పార్టీల నుండి వచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకున్నాము మరియు సరైన దిశలో తగిన చర్యలు తీసుకుంటాము. ఈ నేపథ్యంలో జూలై 4న కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుందని హోంశాఖ ప్రకటించింది.

## ప్రతిపక్షాల ఐక్యవేదికలో మనస్పర్థలు

న్యూఢిల్లీ, జూన్ 24 : ప్రతిపక్షాల ఐక్యవేదిక సమావేశం జరిగి 24 గంటలు గడవక ముందే నేతల్లో మనస్పర్థలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను పార్లమెంటులో వ్యతిరేకించేందుకు కాంగ్రెస్ వెనుకాడుతోందని, 31 మంది ఎంపీలున్న కాంగ్రెస్ పార్లమెంటులో ముక్తకంఠంతో అడ్డుకోవాలని, అప్పుడే తాము విపక్ష కూటమిలో కొనసాగుతామని ఆప్ ప్రకటించింది. దీనిపై ఇవాళ ఆప్ ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ విషయంలో ఢిల్లీ ప్రజల పక్షాన నిలుస్తారో లేదో కాంగ్రెస్ పార్టీ తేల్చుకోవాలని ఆప్ పేర్కొంది. దీనిపై స్పందించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ప్రభుత్వ నిర్ణయంతో ఏకీభవించడం, విభేదించం పార్లమెంటు బయట జరగవని, ఇప్పుడు ఆప్ దీనిని ఎందుకింత ప్రచారం చేస్తుందో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా కూటమిలో సీపీఎం ఉండటాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నపశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమావేశం తర్వాత కూడా అదే విషయాన్ని ప్రస్తావించారు. సీపీఎంతో కలిసి తాము పనిచేయాలేమని స్పష్టం చేశారు. తమకు కేరళలో కాంగ్రెస్ కూటమి (యూడీఎఫ్) ప్రత్యర్థి అని, బీజేపీని గద్దె దించాలనే విషయంలో తాము సానుకూలంగా ఉన్నా.. ఆ రాష్ట్రం విషయంలో మాత్రం తాము కాంగ్రెస్‌తో దూరాన్ని పాటిస్తామని సీపీఎం తెలిపింది. జాతీయ స్థాయిలో పొత్తు సాధ్యం కాదని, రాజకీయ అంశాలపై ఉమ్మడి వైఖరిని అవలంబించ వచ్చునని పేర్కొన్నది. ఈ పరిణామాలతో ఐక్యవేదిక ఏర్పాటుకు కొంత విఘాతం కలిగినట్టుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ముగిసిన ప్రధాని అమెరికా పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. అప్పుడే తమ దేశానికి రావాలని ప్రధాన మంత్రి మోదీని ఆహ్వానించారు రోజులు ఈజిప్టులో పర్యటిస్తారు మోదీ. ఈ సందర్భంగా ఈజిప్ట ప్రధానితో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. అధ్యక్షుడు అదబెల్ ఫత్తా ఎలొసిసితో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆఫ్రికన్ దేశంలో నివసిస్తున్న భారతీయ సమాజ సభ్యులను కూడా ప్రధాని మోదీ కలుస్తారు. ఈజిప్ట గ్రాండ్ ముఫ్తీ డాక్టర్ షాకీ ఇబ్రహీం అబ్దెల్ కరీం అల్లమ్‌తో ప్రధాని మొదటి రోజు సమావేశం అవుతారు. కొందరు ఈజిప్ట నాయకులతోనూ మోదీ భేటీ అవుతారు. ఆదివారం ప్రధాని మోదీ అల్ హకీమ్ మసీదును సందర్శించనున్నారు. కైరోలోని 16వ ఫాతిమిడ్ ఖలీఫా అల్‌హకీమ్ బిఅమ్ర్ అల్లా (9851021) పేరు మీద ఉన్న ఈ చారిత్రాత్మకమైన, ప్రముఖ మసీదులో ప్రధాని దాదాపు అరగంట సేపు గడుపుతారు. అలాగే మొదటి ప్రపంచ యుద్ధంలో ఈజిప్ట కోసం అత్యున్నత త్యాగం చేసిన భారతీయ సైనికులకు నివాళులు అర్పించేందుకు హెలియోపోలిస్ వార్ గ్రేవ్ స్మశాన వాటికను కూడా మోదీ సందర్శిస్తారు. ఆఫ్రికన్ ఖండంలోని ఈ దేశం భారతదేశ అత్యంత ముఖ్యమైన వాణిజ్య భాగస్వాముల్లో ప్రధానమైంది అలా మోదీ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం ఈజిప్ట ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం 1978 నుంచి అమలులో ఉంది. ఇకపోతే అమెరికాలో మోదీ పర్యటన విజయవంతంగా ముగిసింది. టెస్లా సీఈవో ఎలన్ మస్క్‌తో సహా అగ్రశ్రేణి భారతీయ, అమెరికా సీఈవోలతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌లో జరిగిన టెక్ మీటింగ్‌లో ఆపిల్, ఆల్ఫాబెట్ (గూగుల్), మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఓపెన్‌ఏఐ వంటి అగ్రస్థాయి టెక్నాలజీ కంపెనీల అధిక్షులతో ప్రధాని మాట్లాడారు. వైట్‌హౌస్‌లో లోపల దాదాపు గంటకు పైగా ఈ సమావేశం సాగింది. ఇండియాలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై చర్చ జరిగింది. గ్లోబల్ అధిక్షులు అడిగిన అన్ని ప్రశ్నలకు మోదీ సమాధానం చెప్పారు. భయం వదిలేసి భారత్ రమ్మంటూ భరోసా ఇచ్చారు. మీ కోసం ఇండియా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయంటూ ఆహ్వానించారు. మోదీతో మీటింగ్ తర్వాత... గూగుల్ అధిక్ష సుందర్ పిచాయ్, అమెజాన్ యొక్క అధిక్ష ఆండ్రూ జాస్సీ ఇండియాలో ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఎలాన్స్ ప్రకటించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో స్పీడ్ పెంచడం, లోకల్ లాంగ్వేజీల కంటెంట్‌ను ప్రోత్సహించడం, కొత్త ఉద్యోగాలు సృష్టించడం, ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం లక్ష్యంగా ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉంటాయి.

# త్వరలో.. భూహక్కు పత్రాలు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

రీసర్వేపై కలెక్టర్లతో సమీక్షిస్తూ జిల్లాల వారీ ప్రగతిని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ రెండవ దశ పక్రియను పూర్తి చేసేందుకు ఒక టైం లైన్‌ను పెట్టామని తెలిపారు. అదేమంటే వచ్చే జూలై 31 నాటికి విలేజ్ సర్వేయర్ లాగిన్ డేటా ఎంట్రీని పక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అలాగే ఆగస్టు 31 నాటికి ఫైనల్ ఆర్ఓఆర్‌ను పూర్తిచేసి పబ్లికేషన్‌ను కూడా పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ 30 నాటికి రాళ్ళు పాతడంతో పాటు భూహక్కు పత్రాల పంపిణీని కూడా పూర్తి చేయాలని చెప్పారు. అక్టోబరు 15 నుండి రిజిస్ట్రేషన్లను ప్రారంభించాలని సిఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఈవిషయంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ కనపర్చి నిర్దేశిరచిన గడవు ప్రకారం ఈపక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్దిష్ట గడువులోగా ఈపక్రియను పూర్తి చేసేందుకు కలెక్టర్, జెసి స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఈసమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సిసిఎల్ఏ జి.సాయి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లాల వారీ భూహక్కు, రెండవ దశ భూరీ సర్వే జరుగుతున్న విధానాన్ని వివరించారు. ప్రతి రోజు దీనిపై కలెక్టర్లతో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2లక్షల మ్యుటేషన్లు 4లక్షల సబ్ డివిజన్లు జరిగాయని పేర్కొన్నారు. అంతేగాక ఐదారు లక్షల సరిహద్దు వివాదాలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి వర్యుల ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం మాట్లాడుతూ ఎన్ఆర్ఐలకు సంబంధించిన భూమి పత్రాలను డిజిటల్ రూపంలో పంపాలని సూచించారు. దానిపై స్పెషల్ సిఎస్ సాయి ప్రసాద్ స్పందించి భూ యజమానులైన ఎన్ఆర్ఐలకు పీడీఎఫ్ రూపంలో పంపుతామని చెప్పారు. రాష్ట్ర సర్వే మరియు సెటిల్మెంట్ శాఖ కమీషనర్ సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ గతంలో సర్వే రాళ్ళను 13వ నోటిఫికేషన్ అయ్యాక పాతేవారని కాని ఇప్పుడు ఆర్ఓఆర్ పూర్తయ్యే వరకు వేచి చూడక ఏక కాలంలోనే పాతాలని చెప్పామని ఆవిధంగానే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే 700లకు పైగా గ్రామాల్లో ఆర్ఓఆర్ పక్రియ పూర్తయిందని తెలిపారు. ఈసమావేశంలో సియంఓ అదనపు కార్యదర్శి ఆర్.ముత్యాల రాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రిజిస్ట్రేషన్ల పక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అదనపు సిసిఎల్ఏ ఇంతియాజ్ భూహక్కు, రీసర్వే జరుగుతున్న తీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రామ సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేయాలి సిఎస్. రాష్ట్రంలో చేపట్టిన గ్రామ సచివాలయాల, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన ఈ అంశంపై మాట్లాడుతూ ఈ గడువును దృష్టిలో ఉంచుకుని త్వరిత గతిన ఆనిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే 6వేల 84 గ్రామ సచివాలయాల భవనాలు పూర్తి కాగా 1861 ఫినిషింగ్ స్థాయిలోను, 825 రెండవ శ్లాబు స్థాయిలోను, 523 రూఫ్ స్థాయిలోను, 681 రూఫ్ లెయిడ్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి ఇప్పటికే 3వేల 609 భవనాలు పూర్తి కాగా 1100 బేస్మెంట్ స్థాయిలోను, 966 రూఫ్ స్థాయిలోను ఉన్నట్లు వివరించారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి. కృష్ణబాబు మాట్లాడుతూ 8321 వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల్లో 2246 ఈనెలాఖరు లోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా 632 బిలో బేస్మెంట్ లెవెల్,1571 బేస్మెంట్ స్థాయిలోను ఉన్నట్లు చెప్పారు. జగనన్నకు చెబుదాం కింద వచ్చే ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆర్థికేతర అవసరాలకు సంబంధించిన అంశాలను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈసమావేశంలో సియంఓ పియంయు డిప్యూటీ కలెక్టర్ భవాని శంకర్ మాట్లాడుతూ గత మేనెలలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటి వరకూ 74వేల 168 ఫిర్యాదులు రాగా వాటిలో 53 వేల వరకూ పరిష్కారం అయ్యాయని చెప్పారు. 70 శాతం వరకు ఫిర్యాదులు రెవెన్యూ, పిఆర్ అండ్ ఆర్డి, ఇంధన, ఎంఏయుడి, హోం శాఖలకు సంబంధించినవే ఉన్నాయని పేర్కొన్నారు. అంతే గాక ఫిర్యాదుల్లో అధికశాతం ఆర్థికేతర అవసరాలకు సంబంధించినవే ఉంటున్నా యని తెలిపారు. ఈవీడియో సమావేశంలో వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలు తదితరులు పాల్గొనగా సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### కొత్త సబ్ డిస్ట్రిక్టుల ఏర్పాటుపై ప్రభుత్వం నోటిఫికేషన్

అమరావతి: భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్టులను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా, పార్వతీపురం మన్యం, నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం, కడప, కోనసీమ, ఏలూరు, కర్నూలు, తూర్పు గోదావరి జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్టులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు – రిజిస్ట్రేషన్ల శాఖ తరపున నోటిఫికేషన్ జారీ అయ్యింది. తక్షణమే ఈ నోటిఫికేషన్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్టులలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం పేర్కొంది. అలాగే కొత్త సబ్ డిస్ట్రిక్టులలోని రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్ డిస్ట్రిక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నోటిఫికేషన్లో పేర్కొన్న గ్రామాలు ఇక నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్టుల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కూడా నోటిఫికేషన్లో పేర్కొంది.

## గ్లాస్ గుర్తు రిజర్వ్

అమరావతి, జూన్ 24 (మనం న్యూస్) : జనసేన గాజు గ్లాస్ గుర్తు విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ చేస్తూనే.. రాష్ట్ర పార్టీగా గుర్తింపు కల్పించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి కామన్ సింబల్‌గా గాజు గ్లాస్ గుర్తును కేటాయించనుంది. ఇక రాష్ట్ర ఎన్నికల సంఘం గాజు గ్లాస్‌ను గుర్తించినందున కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే విధానాన్ని అవలంభించనుంది. ఇక నుంచి జనసేన అభ్యర్థులు ఎక్కడ నుంచి పోటీ చేసినా వారికి ఇదే గుర్తును కేటాయిస్తారు. వచ్చే ఎన్నికల్లో కామన్ సింబల్‌గా గాజు గ్లాస్ నిలవనుంది. తాజాగా ఈసీ చెప్పిన ఈ వార్తతో.. జనసేనకు బిగ్ రిలీఫ్ లభించింది. వైసీపీ, టీడీపీ మాత్రమే రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలని పేర్కొంది. అయితే, గత ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీ పొందే ఓట్లు, సీట్లు రానందు వల్లే జాతీయ ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ కేటగిరిలో జనసేన గాజు గ్లాస్ గుర్తును చేర్చింది. కేవలం నిబంధనలను అనుసరించే అలా చేశారు. ఆ గుర్తును ఇక నుంచి వేరే పార్టీలకు ఇచ్చే ఛాన్స్ లేదు. జనసేన రిక్వెస్ట్ ప్రకారం ఆ పార్టీ అభ్యర్థులందరికీ కామన్ సింబల్‌గా గాజు గ్లాసునే కేటాయించనున్నారు. మరో ఐదు జాతీయ పార్టీలు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు ఉన్న 11 పార్టీలకు ఈసీ గుర్తులను కేటాయించింది. ఆమ్ ఆద్మీని జాతీయ పార్టీగా, సీపీఐ, ఎన్ సీపీలను రాష్ట్ర పార్టీలుగా గుర్తింపు పొందిన పార్టీలుగా గుర్తించింది. రాష్ట్ర పార్టీల జాబితాలో ఉన్న ఆర్ఎల్ డీని రిజిస్టర్డ్ పార్టీల జాబితాలో చేర్చింది. అయితే ఈ పార్టీకి ఎలాంటి గుర్తుని కేటాయించలేదు. ఇక బీఆర్ఎస్ ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల జాబితాలో ఉంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి కేఆర్ బీహెచ్ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అణచివేస్తామన్నారు. టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో కొనసాగుతోంది. ప్రస్తుతం సూళ్ళూరుపేట నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న లోకేష్ వజ్జావారిపాలెం క్యాంపు సైటులో చర్చి ఫాస్టర్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. 2014లో రాష్ట్ర విభజన ఏపీ ప్రజల కోరికకాదని.. కట్టుబట్టలతో బయటకి గెంటేశారని అన్నారు. కుల మతాలకు అతీతంగా చంద్రబాబు పాలన సాగించారని తెలిపారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన మొదలైనా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పరిపాలించారని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వంలో చర్చిలపైనా దాడులు జరిగాయన్నారు. పెళ్లికానుక, పండుగ కానుకలు ఎత్తేశారని మండిపడ్డారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అందరూ కలిసి పనిచేస్తేనే రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. గతంలో తాము చేసిన కార్యక్రమాలు ప్రజలకు చెప్పుకోలేకపోయామని.. అందుకే ఓడిపోయామన్నారు. టీడీపీ హయాంలో అనేక స్కీమ్‌లు తెచ్చామని.. ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య ఎత్తేశారని... పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని లోకేష్ అన్నారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుబాటులోకి తెస్తామన్నారు. ఫాస్టర్లు అందరికీ బటన్ నొక్కితే ఐడీకార్డులు వచ్చేలా చూస్తామన్నారు. ఫాస్టర్లకి గౌరవవేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. మీరు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు... ప్రభుత్వమే మీ చుట్టూ తిరిగేలా చేస్తామమని యువనేత అన్నారు. చంద్రబాబు బరయల్ గ్రౌండ్స్‌కు రూ.52వేల కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. చర్చి నిర్మాణాలకు టీడీపీ సహాయం చేసిందని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం అన్ని కార్పొరేషన్లులానే క్రిష్టియన్ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అంటే చట్టాలు అతిక్రమించే వారికి భయమన్నారు. చట్టాలు కొందరికి చుట్టాలుగా మారాయని.. అందరికీ సమానంగా చట్టాలు అమలయ్యేలా చూస్తామని స్పష్టం చేశారు. చర్చిలపైన వైసీపీ జెండాలు ఎగురవేస్తారని.. వ్యతిరేకంగా మాట్లాడితే ఫాస్టర్లను చర్చిల్లోకి రానివ్వరన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమని.. చంద్రబాబు సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. శాశ్వత మేరేజ్ సర్టిఫికేట్లు ఇస్తామని.. క్రిస్టియన్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి అండగా ఉంటామని తెలిపారు.

## వారాహి యాత్రకు వర్షం అడ్డంకి

- వాతావరణాన్ని బట్టి నేటి యాత్ర

అమలాపురం, జూన్ 24 (మనం న్యూస్): జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ చేస్తున్న వారాహి యాత్రకు వర్షం అడ్డంకిగా మారింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా... రాజోలు నియోజకవర్గం మలికిపురంలో శనివారం జరగనున్న వారాహి సభ వాయిదా వేసినట్లుగా జనసేన ప్రకటించింది. సభకోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వాయిదా నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం వాతావరణ పరిస్థితులను పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్రం బాగుండాలంటే ప్రభుత్వం మారాలి, జనం బాగుండాలంటే జగన్ పోవాలి.. హలో ఏపీ బైబై వైసీపీ అనే నినాదాలతో వారాహియాత్రను పవన్ కొనసాగిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఫీల్డ్ విజిట్‌తో పాటు వివిధ వర్గాల వారితో సమావేశం అవుతున్నారు. వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. అన్ని వర్గాలతో మమేకం అవుతూ యాత్ర సాగిస్తూ.. తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇటీవల వారాహి యాత్ర ప్రారంభానికి ముందు పవన్ కల్యాణ్ మంగళగిరిలో ధర్మయాగం నిర్వహించారు. అప్పటి నుంచి ఆయన శాకాహారానికి మాత్రమే పరిమితం అయ్యారు. దీక్ష కారణంగా ఫ్రూట్స్ మాత్రమే తింటూ ఉండటం.. తీరిక లేకుండా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూండటం?.. పవన్‌కు కాస్త నీరసం ఏర్పడిందని చెబుతున్నారు. వర్షంకారణంగా విశ్రాంతి లభించడంతో పూర్తి స్థాయిలో కోలుకుంటారని జనసేన వర్గాలు భావిస్తున్నాయి.

# బాబుతో పొత్తుంటుందని మేము చెప్పామా?

(మొదటిపేజీ తరువాయి)

స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ చీఫ్ చంద్రబాబుతో కలిసి బీజేపీ పొత్తుతో వెళుతుందని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమిత్ షాతో చంద్రబాబు కలిసినంత మాత్రాన ఎవరిష్టం వచ్చినట్లు వారు ఊహించుకుంటే .. తామెలా చెబుతామని అడిగారు. అమిత్ షాతో భేటీ తరవాత బాబు ఎక్కడా ఆ అంశంపై మాట్లాడలేదని తెలిపారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై బీజేపీ పార్టీ ముఖ్య నేతలు విమర్శలు చేశారని.. ఈ పరిణామాలను ఎలా అయినా ఎవరికి వారు అన్వయించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మీరు అడగటం సహజం.. నేను చెప్పడం ధర్మమని తెలిపారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనేది తన ఆకాంక్ష అన్నారు. ప్రధాని మోడీచేసిన అభివృద్ధి, సంక్షేమం అందరికీ కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని.. చూపాలని అడుగుతున్నామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కాపు ఉద్యమ నేత ముద్రగడలు ఇద్దరూ రాజకీయాల్లో ఉన్నారని.. ప్రజా జీవితంలో ఉన్నారని తెలిపారు. వారిద్దరి మధ్య వివాదం... కులపరంగా చూడకూడదని.. కేవలం రాజకీయంగా మాత్రమే చూడాలనేది తన అభిప్రాయంగా సోమువీర్రాజు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీతో పొత్తు వ్యవహారం హాట్ టాపిక్ గానే ఉంటంది. ఎక్కడుకు వెళ్లినా ఏపీ బీజేపీ నేతలకు ఈ ప్రశ్న మాత్రం మీడియా నుంచి వస్తుంది. కానీ వారికి కూడా సమాధానం తెలియదు. చంద్రబాబు మా పార్టీ పెద్దలను కలిశారు... ఏపీకి అమిత్ షా, నడ్డా వచ్చి వైసీపీని విమర్శించారు.. మేమూ వైసీపీ ఒకటి కాదని చెప్పారని సోము వీర్రాజు గుర్తు చేశారు. తర్వాత ఏంటనేది మనం ఆలోచించుకుంటున్నామని సోము వీర్రాజు నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. జగన్ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా విమర్శలు చేశారని.. మరి చర్యలెప్పుడు తీసుకుంటారని చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు ప్రశ్నిస్తున్న అంశంపై సోము వీర్రాజు ఘాటుగా స్పందించారు. చంద్రబాబు, అచ్చెన్నపై తన వ్యాఖ్యలను విమర్శలుగానో.. వ్యతిరేకంగానో చూడొద్దన్న వీర్రాజు దీనిపైనా సోము వీర్రాజు స్పందించారు. వారు బీజేపీని ప్రశ్నిస్తూ.. అలా మాట్లాడినందువల్ల తాము స్పందించాల్సి వచ్చిందన్నారు. తాము ఏదో ఓ పార్టీకి దగ్గరగా ఉన్నామని చెప్పేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని బీజేపీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. కొద్ది రోజుల కిందట చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి అమిత్ షా, జేపీ నడ్డాలను కలిశారు. అయితే ఆ సమావేశంపై రాష్ట్ర బీజేపీ నేతలకు ఎలాంటి సమాచారం లేదు. అసలు ఆ సమావేశం పొత్తుల గురించేనా అన్నది కూడా తెలియదు. అయితే ఆ తర్వాత రాష్ట్రానికి వచ్చిన బీజేపీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా ఇద్దరూ వైసీపీని విమర్శించడంతో పొత్తులపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ అంశంపై తరచూ చంద్రబాబు, అచ్చె న్నాయుడు మాట్లాడుతూండటంతో బీజేపీ నేతలు కూడా విమర్శలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు వాటిపై సోము వీర్రాజు.. అవినుకూలమో.. వ్యతిరేకమో కాదని చెప్పడం ద్వారా.. వివరణ ఇచ్చే ప్రయత్నం చేయడం రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

## బాలుడిపై దాడి...

(మొదటిపేజీ తరువాయి)

7వ మైలు వద్ద ఓ చిరుతపులి బాలుడిపై దాడిచేసింది. తన తాతతో కలిసి అక్కడే ఉన్న దుకాణంలో తినుబండారాలు కొనుక్కుంటుండగా ఒక్కసారిగా వచ్చిన చిరుత.. బాలుడి మెడ పట్టుకుని ఎత్తుకెళ్లింది. వెంటనే స్పందించిన దుకాణదారుడు, బాలుడి తల్లిదండ్రులు, భద్రతా సిబ్బంది కేకలు పెడుతూ చిరుత వెనుక పరుగులు తీశారు. దీంతో కంట్రోల్ రూం వద్ద బాలుడిని వదిలేసి అడవిలోకి వెళ్లిపోయింది. దీంతో తీవ్రంగా గాయపడిన బాలుడిని పద్మావతి చిన్నపిల్లల దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి బాగానే ఉందని వైద్యులు వెల్లడించారు.

## ప్రాజెక్టులపై చర్చిద్దాం రా

(మొదటిపేజీ తరువాయి)

తెలుసా?. నెల్లూరు సిటీలో చర్చిద్దాం.. దమ్ముంటే రా... లోకేష్ అంటూ అనిల్ ఛాలెంజ్ విసిరారు. రాష్ట్రమంతా పాదయాత్ర తరువాత ముందు మంగళగిరిలో గెలువు చూద్దామన్నారు. ఆనం కుటుంబం పట్ల ఇంకా మంచిపేరు ఉందంటే అది విజయ్ కుమార్ రెడ్డి వల్లే అని అన్నారు. ఎమ్మెల్యే అవకాశం ఇస్తే జగన్‌ను విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. జిల్లాలో అభివృద్ధిపై ఆనం వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి ఆనం రాజీనామా చేసి వెళ్ళాలి అని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు.

## పాల ఏకిరి కులస్తులందరిని కలుపుకుపోతాం

- బీసీలకు అండగా ఉంటాం : పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టలు




బంగారుపాలెం, జూన్ 24, మనం న్యూస్: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గం పరిశీలకుడు ఎంబి కుమార్ రాజా శనివారం బంగారుపాలెం మండలంలోని ఆయన స్వగృహం నందు పాల ఏకిరి బిసి నాయకులు ఆయనకు ఘనముగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలఎకిరి కులస్తులే కాక బీసీ కోసం బిసి కలిసిమెలసి ఏ సమస్య వచ్చినా తన వంతు కృషి చేస్తామని సమావేశంలో తెలియజేశారు. పాల ఏకిరి కులస్తులు జిల్లాలేకాక రాష్ట్రంలో అందరూ కలిసిమెలిసి కట్టుగా ఉండి ఆ సమస్యను పరిష్కరించే విధంగా ముందుండాలని డైరెక్టులకు పాలయ్యేకిరి కులస్తులకు తెలియజేశారు. ఏ ప్రభుత్వం చేదుగా ఇప్పటి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన కులస్తులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడము చాలా మంచిదిగా ఉందని తెలిపారు. అలాగే దిగుమతముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాల ఏకిరి కులస్తులను బీసీలు చేర్చడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మనకు ఒక కార్పొరేషణ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పాల ఏకిరి కులస్తులు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కొనియాడారు. అలాగే కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా స్వగృహం నందు పాలయకిరి కులస్తులు ఆయనకు డైరెక్ట్ లకు ఘనముగా పూలమాలవేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం పాల ఏకిరి కులస్తుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి డైరెక్టర్లు నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రఘుపతి కిరణ్ శేషాచలం. చలపతి మదనపల్లి. లడ్డు రమణ పొంగునూరు. సభాపతి పులివెందుల. పరంధాము అనంతపురం. రెడ్డప్ప తిరుపతి. చలపతి ధర్మవరం. శ్రీలక్ష్మి రాయచోటి. కులమమ్మ పుట్టపర్తి. అరుణ్ కుమారి రాజంపేట. జిల్లా అధ్యక్షులు మురళి. పలువురుపాల ఏకిరి కులస్తులు పాల్గొన్నారు.

## ద్రావిడా యూనివర్సిటీ విద్యార్ధికి ఘనంగా నివాళులు



కుప్పం, జూన్ 24, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో బి.కామ్ 6వ సెమిస్టర్ చదువుతున్న శివరామ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వర్శిటీ ప్రాంగణంలో విద్యార్ధి శివరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్లు వాడకం తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో శ్రమకోర్చి, ఎన్నో ఆశలతో తమ బిడ్డలను చదువుకునేందుకు పంపుతారని అయితే విద్యార్థులు చేసే నిర్లక్ష్య వైఖరి వల్ల నేడు తల్లిదండ్రులకు శోకం మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా మెలిగి, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.అనంతరం విద్యార్థి మృతి పట్ల బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, బోధన, బోధనేతర సిబ్బంది,మరియు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్తు బత్తయ్య భౌతికకాయానికి బొల్లినేని నివాళులు



శ్రీకాళహసి, జూన్ 24, మనం న్యూస్: మృతి చెందిన నాగమల్లి దత్తు బత్తయ్య భౌతిక కాయానికి బొల్లినేని జగన్నాధం నాయుడు నివాళులర్పించారు. శ్రీకాళహస్తి మండలం, కాపుగున్నేరి గ్రామంకు చెందిన నాగమల్లి దత్తు బత్తయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త బొల్లినేని జగన్నాధం నాయుడు కాపుగున్నేరి గ్రామంకు చేరుకొని నాగమల్లి దత్తు బత్తయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు చేరవేయడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న వాలంటీర్లు

- వాలంటీర్‌ల కృషిని గుర్తించి వాలంటీర్ లకు వందనం కార్యక్రమం రూపొందించిన ముఖ్యమంత్రి
- సకాలంలో కుప్పం హంద్రీ - నీవా కాలువ పనులు పూర్తి
- కుప్పం మునిసిపాలిటి అభివృద్ధికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి
- జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద కుప్పం మున్సిపాలిటీకి మంజూరైన ఈ -ఆటోలను ప్రారంభించిన మంత్రి







కుప్పం, జూన్ 24, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలనులబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్లు ప్రధాన భూమిక పోషిస్తున్నారని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పెర్కొన్నారు.శనివారం కుప్పం లోని పాత మున్సి పల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వాలంటీర్ లకు వందనం కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలను అందించడంలో భాగంగా ప్రతిష్టాత్మకమైన సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దీనితో పాటు పథకాల వివరాలను వివరించి అర్హులకు సంక్షేమ ఫలాల లబ్దిని పొందేలా చేయడంలో వాలంటీర్లు ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి 2 వేల ఇళ్ళకు ఒక సచివాలయం, సచివాలయం పరిధిలోని ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ ను నియమించడం జరిగిందన్నారు. కరోనాలాంటివిపత్కర సమయంలో వాలంటీర్లు అందించిన సేవలు హర్షనీయమన్నారు. ప్రభుత్వ శెలవు దినములు, ప్రకృతి వైపరీత్యాలతో సంబంధం లేకుండా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటవ తేది నాడు లశీఛనుగా ఫించన్లను అందిస్తున్నారన్నారు.ఇటువంటి సేవలు అందిస్తున్నవాలంటీర్లనుగౌ రవిం చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వాలంటీ ర్లకు వందనం కార్యక్రమం ద్వారా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర బిరుదులతో సత్కరించి నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా కుప్పంమునిసిపాలిటి పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను వై.యస్.ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతలలో సంఘాల ఖాతాలతో సంబంధం లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలకు జమ చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. దీని కొరకు దాదాపు రూ.26 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు, ఇందులో మూడు విడతల నగదును లబ్దిదారుల ఖాతాలలోకి వేయడం జరిగిందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల ఏర్పాటుతో పాటు అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు వంటివి ఏర్పాటు చేసామన్నారు. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కుప్పం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కుప్పంను మునిసిపాలిటిగా ప్రకటించి అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అందుకు అవసరమైన నిధులను విదుదల చేయడం జరుగుతున్నదన్నారు. గత కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు త్వరలో హంద్రీ - నీవా కాలువ పనులు పూర్తి చేసి కుప్పం కు నీరు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 5 మందికి సేవారత్న, 23 మందికి సేవామిత్ర, ఒకరికి సేవావజ్రలకు మంత్రుల చేతుల మీదుగా అవార్డులు, సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద కుప్పం మున్సిపాలిటీకి మంజూరైన 8 ఈ - ఆటోలను మంత్రి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప,జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, కంచర్ల శ్రీకాంత్, పలమనేరు - కుప్పం -మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొండవీటి నాగ భూషణం, కుప్పశీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, ఎంపీపీ అశ్విని, మెప్మా పీడీ రాధమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులను ప్రభుత్వ పథకాలలో చేర్పించడం, పత్రాల సమస్యలను పరిష్కరించే బాధ్యతను వాలంటరీలు బాధ్యతగా నిర్వర్తించాలి

- పాకాల ఎంపీడీఓ పి.యం.ఆర్.ప్రభాకర్



పాకాల, జూన్ 24, మనం న్యూస్: ప్రతి సచివాలయంలో వాలంటరీల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలదేనని ఎంపీడీఓ ప్రభాకర్ అన్నారుతిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,ఎంపీపీ లోకనాథం,తాసిల్దార్ భాగ్యలక్ష్మి సమక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సర్పంచుల కు,ఎంపిటీసీలమండల అధికారులకు,పంచాయతీ కార్యదర్శులకు,సచివాలయ సిబంది వెల్ఫేర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ పి.యం.ఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ అర్హులను ప్రభుత్వ పథకాలలో చేర్పించడం,పత్రాల సమస్యలను పరిష్కరించే బాధ్యతను వాలంటరీలు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.ప్రతి సచివాలయంలో వాలంటరీల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వాలంటరీలపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.జూలై 1 నుండి 28వ తేదీ వరకు మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలోని గ్రామాలలో ప్రతి పౌరుడికి జగనన్న సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి వాలంటరీ గడపగడపకు వెళ్లి వారికి ప్రభుత్వం మంజూరు చేసిన 11 పత్రాలు కులధ్రువీకరణ,ఆదాయ,జనన,మర ణ,ఇన్క మ్,కుటుంబ,వివాహ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు,పంట సాగుహక్కు కార్డు,మ్యూటేషన్ లను పత్రాలను ఉచితంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారుఈ కార్యక్రమంలో పాకాల పంచాయతీ ఈఓ మోతి,ఏఓ పుష్పవతి,హార్టికల్చర్ అధికారిణి శైలజ,ఈ.ఓ.పీ.ఆర్.డి, వివిధ శాఖల మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,సర్పంచులు,ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యం అయినా ఎన్నటికీ ధర్మమే గెలుస్తుంది

- న్యాయవాది పొన్నేపల్లి



శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: అధర్మంగా శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని నియమిస్తూ ఏపీ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర అత్యున్నత ధర్మాసనం తప్పు పట్టడమే కాకుండా స్టే వి. దించడం హర్షణీయమనీ, చివరకు ధర్మమే గెలించిందని న్యాయవాది, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నేపల్లి వెంకటాచలపతి అన్నారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ గత ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధంగా జరిగాయన్నారు. 2020-21 ఏడాదికి బార్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఓ న్యాయవాది 2022-23 ఏడాదిలో కూడా ఎన్నికలు నిర్వహించకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. అదే పంథాను 2023-24 ఎన్నికల్లో కూడా కొనసాగించే అవకాశం ఉండడంతో తాను ఎన్నికలు జరపాలని ఏపీ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన బార్ కౌన్సిల్ ఈ ఏడాది మార్చిలో ఎన్నికలు జరపాల్సిందిగా సూచిస్తూ లాయర్ సురేంద్ర బాబును ఎన్నికల అధికారిగా నియమించిందని గుర్తు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం తమ ప్యానెల్ సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అయితే మాజీ ప్రెసిడెంట్ వర్గం నుంచి ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయకపోవడంతో తాను శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ధ్రువీకరిస్తూ ఎన్నికల అధికారి సురేంద్ర బాబు మార్చి 27న నియామక పత్రం అందించారని చెప్పారు. అయితే మాజీ ప్రెసిడెంట్ మా నియామకం చెల్లదనీ, ప్రెసిడెంట్ గా ఆయనే కొనసాగాలంటూ ఏపీ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేశాడని చెప్పారు. ఏపీ బార్ కౌన్సిల్ ఆయనకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసిందని వాపోయారు. దీంతో బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ తాము రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో రిట్ ఫిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. విచారణ జరిపిన హై కోర్టు ఏపీ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ స్టే విధించిందన్నారు. తద్వారా న్యాయబద్ధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాకు అవకాశం దక్కడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పుతో చివరకు ధర్మమే గెలిచిందని కొనియాడారు. న్యాయవాది ఏ. బాలాజీ పాల్గొన్నారు.

## గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేయడం హర్షణీయం

- అంజూరు చక్రధర్



శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ అన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి అంటే ఈ ప్రభుత్వం మారాలి. జనసేన పార్టీ ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసును రిజర్వు చేస్తూ రిజిస్టర్ చేయడం హర్షణీయం అని అన్నారు.ఇది జనసేన పార్టీకి శుభపరిణామం అని అన్నా రు. జనసేన ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల హెల్త్ ఇన్సూ రెన్స్. రైతాంగానికి సం పూర్ణ మద్దతు ధర దక్కేలా చర్యలు ఉంటా యని అన్నారు. రానున్న ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుకు ఓటు వేసి, జనసేన ప్రభుత్వాన్ని తీసుకొద్దామని అన్నారు.

## శ్రీ సద్గురు యోగి నారాయణ సభ్యులు ట్రస్ట్ సమావేశం



కుప్పం, జూన్ 24, మనం న్యూస్ : కుప్ప మున్సిపాలిటీకి సంబంధించిశ్రీ సద్గురు యోగి నారాయణ సేవా సంఘం ట్రస్ట్ సభ్యులు సమావేశం నిర్వహించారు సేవ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వచ్చే శనివారం ఒకటో తేదీ కైవరం క్షేత్రం సందర్శన వెళ్తున్న సందర్భంగా అందరూ ఆహ్వానితులే కావున శనివారం 01.07.2023 తేదీ ఉదయం 6 గంటలకు తిరుపతి గంగమ్మ గుడి దగ్గరికి రావాలనిసేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి గోపి నాథ్, వెంకట రమణ బాబు ,ప్రసాద్ మరియునాగరాజు న్యాయవాది,(నాను), చలపతి, తిరుపతి గంగమ్మ మాజీ డైరెక్టర్ మంజు నాథ్, నాగభూషణం,ముని చంద్ర, రాజేంద్ర, తదితరులు బలిజ నాయకులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో బొల్లినేని



శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: రాచగున్నేరి గ్రామం చేమూరు మోహనయ్య కుమారుడు మురళి వివాహ వేడుకల్లో మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త బొల్లినేని జగన్నాథం నాయుడు పాల్గొన్నారు. రాచగున్నేరి గ్రామం చేమూరు మోహనయ్య కుమారుడు మురళి వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన బొల్లినేని జగన్నాథం నాయుడు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు

## సురేష్ బాబుని కలిసిన 16 వార్డు సభ్యులు



కుప్పం, జూన్ 24, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి డాక్టర్ సురేష్ బాబు ను16 వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి వార్డులోఉన్న సమస్యలను తెలియజేసినారు

# రీ-సర్వే, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగవంతం కావాలి

• జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, జూన్ 24, మనం న్యూస్: జిల్లాలో జరుగుతున్న రెండవ విడత రి సర్వే పనులు పకడ్బందీగా జరిగేలా చూడాలని నిర్దేశించిన సమయానికి పూర్తి కావాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అమరావతి నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలను సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జెసి డీకే బాలాజీ హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ రీ సర్వే మొదటి విడతలు 74 గ్రామాలు పూర్తి చేయగలిగామని అందులో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టడానికి అవగాహన కల్పించాలని అన్నారు. రెండు విడుదల జరుగుతున్న రి సర్వే 187 గ్రామాలకు గాను ఇప్పటివరకు 56 పూర్తి చేయగలిగామని మిగిలినవి కూడా నిర్దేశించిన సమయానికి రానున్న ఆగస్టు ఆఖరికి పూర్తయ్యేలా చూడాల్సి ఉంటుందని తెలిపారు. ప్రధానంగా డేటా ఎంట్రీ లో ఫోటోలు మిస్ మ్యాప్ కాకుండా ఖచ్చితమైన ఎంట్రీ ఉండాలని ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని అన్నారు. రీ సర్వేలో విలేజ్ లెవెల్ రిజిస్ట్రేషన్లు ల్యాండ్ కన్వర్షన్ ,ఆధార్ సీడింగ్ వంటివి ప్రధాన అంశాలని అన్నారు. రీసర్వే పూర్తయిన, పూర్తి కావస్తున్న భూములలో హద్దురాలను నాటడం పై దృష్టి పెట్టాలని అన్నారు. రీ సర్వే పూర్తికావస్తున్న వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే కరెక్షన్ మాడ్యూల్ ఆప్షన్ వచ్చిందని తప్పనిసరిగా పూర్తి వివరాలు సరి చూసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అలాగే విలేజ్ హెల్త్ క్లినిక్ లు డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా పనులు వేగవంతం చేయాలని నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ప్రస్తుతం 482 సచివాలయాలకు గాను 207, 431 రైతు భరోసా కేంద్రాలకు గాను 147, విలేజ్ హెల్త్ క్లినిక్ లు 385 కు గాను 73 పూర్తయ్యా యని మిగిలినవి నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులను వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. ఆర్థిక సంబంధంతో కూడుకున్న వాటిని గడువులో పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో అన్ని పంచాయతీలలో. మురికి కాలువలను శుభ్రపరచాలని ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టాలని అన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం లో వీధి దీపాలకు సంబంధించి ఫిర్యాదులు అందితే వాటిని పరిష్కరించాలని అన్నారునేటి నుండి జగనన్న సురక్ష ప్రారంభమైందని ప్రతి గడపకు వెళ్లి వాలంటర్లు ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు , అర్హత కలిగి ఉండి అందని ప్రభుత్వ పథకాలు అందేలా వివరించి సచివాలయం వద్ద సంబంధిత టోకెన్ వచ్చేలా ఏర్పాటు చేసి లబ్ధి పొందేలా చూడాల్సి ఉంటుందని సూచిం చారు.ఈ సమీక్షలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శంకర్ నారాయణ, డిపిఓ రాజశేఖర్ రెడ్డి, డి ఎల్ డివోలుసుశీల దేవి, ఆదిశేషారెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భవన వ్యర్థాలు రోడ్లపై వేస్తే చర్యలు తప్పవు

• కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 24, మనం న్యూస్: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లపైన భవన నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారుల కు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ప్లానింగ్ అధికారులు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో జరిగిన సమావేశంలో కమీషనర్ హరిత మాటాడుతూ రోడ్లపై ఎక్కడంటే అక్కడ భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి వేస్తున్నటువంటి వ్యక్తులను గుర్తించి జరిమానాలు విధించాలన్నారు. అదేవిధంగా ఆ వ్యర్థాలను తీసుకొచ్చిన వాహనాలకు కూడా భారీ జరిమానాలను విధించాలన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలను ఉపేక్షించరాదని, ఫుట్ పాత్ ఆక్రమించిన వారిపై కూడా జరిమానాలతో చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ఆక్రమించుకొని భవనాలు నిర్మిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఎవరైనా ఎక్కడైనా రోడ్డును ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నా, సెట్ బ్యాక్ వదలకుండా భవనాలు నిర్మించినా అలాంటి వారిని ఉపేక్షించినటువంటి అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు కచ్చితంగా తీసుకోబడునని కమిషనర్ హరిత హెచ్చరిక జారీ చేశారు. బీపిఎస్ స్కీములో ఈ నెలాఖరు వరకు పెండింగ్ లో ఉన్న అప్లికేషన్లు అన్నిటిని క్లియర్ చేయాలన్నారు. అదేవిధంగా ఎల్.ఆర్.ఎస్ అప్లికేషన్స్ కూడా క్లియర్ చేయాలన్నారు. అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు బకాయిలు ఉన్నటువంటి ఏజెన్సీలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తిస్థాయిలో తెలపాలని, మొండి బకాయిలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సచివాలయంలో 12 రిజిష్టర్లు మెయింటైన్ చేయాలని, తాము తనిఖీలకు వచ్చినప్పుడు వాటిని పరిశీలించడం జరుగుతుందనే విషయాన్ని సచివాలయ సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు మాస్టర్ ప్లాన్ రోడ్లలో టిడిఆర్ బాండ్లు పంపిణీ సక్రమంగా, వేగవంతంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లు సాయిలీల, శారదాంబ, సూపర్డెంట్ హసీమ్, అన్ని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## జగనన్న నిర్మాణాల్లో పురోగతి సాధించండి

• కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 24, మనం న్యూస్: జగనన్న ఇంటి నిర్మాణాల్లో పురోగతి సాధించి, జగనన్న ఇళ్ళను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మునిసిపల్ ఇంజనీర్లు, హౌసింగ్ అధికారులతో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శనివారం సమావేశం నిర్వహించారు. జగనన్న ఇంటి నిర్మాణాలపై వారం వారం సమిక్షలు నిర్వహించడం, అధికారులు పనులను వేగవంతం చేస్తామని చెప్పడం చేస్తున్నారే గాని, చెప్పినంతలో పనులు ముందుకెల్లడం లేదని కమిషనర్ హరిత అసహనం వ్యక్తం చేసారు. జూలై నెలలో గృహ ప్రవేశాలకు జగనన్న ఇళ్ళ నిర్మాణాలను అనుకున్న మేరకు సిద్ధం చేయాలని స్పష్టంగా చెప్పినా కూడా ఇంత వరకు అనుకున్న మేరకు లక్ష్యాలను పూర్తి చేయకపోవడం తగదన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని చిందేపల్లి, జీపాళెం, కల్లూరు, ఎం.కొత్తపల్లి, సూరప్పకశం, టిసి.అగ్రహారం ప్రాంతాల్లో నిర్మిస్తున్న జగనన్న ఇంటి నిర్మాణ లే అవుట్లలో నిర్మాణల వారిగా ఏఏ దశల్లో వున్నాయో చర్చిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న జగన్న నిర్మాణాలను వేగవంతం చేసి జూలై 17 కల్లా తమకిచ్చిన లక్ష్యాల మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయవల్సిందేనని కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ప్రతి లే అవుట్లలో నీటి కొరత లేకుండా చూడాలని, ఇంకా బోర్లు అవసరమైతే వెంటనే బోర్లను వేయించాలన్నారు. సిమెంట్, ఇటుకలు, ఐరన్ కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని కమిషనర్ హరిత స్పష్టం చేసారు. హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టరను సమన్వయం చేసుకొంటూ లే అవుట్లపై నిరంతరం పర్యవేక్షణ సాగించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలోముని సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, హౌసింగ్ పి.డి వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డిఈలు సంజీవ్ కుమార్, రవీంధ్రరెడ్డి, దేవిక, గోమతి, మహేష్, హౌసింగ్ డిఈ శ్రీనివాసులు, అమెనిటి సెక్రటీర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్షపై అవగాహన కల్పించండి

• కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 24, మనం న్యూస్: ప్రతి వాలంటీర్ తమ క్లస్టర్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించి, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు సహాయపడాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ రామచంద్రానగర్ ఏరియాలో సచివాలయ సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏవిధంగ చేపడుతున్నారని కమిషనర్ హరిత వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిత సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి, ఆ ఇంట్లో వాళ్ళు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులై వుండి కూడా పథకాలను పొందలేక పోతున్నారా అని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాంటి వారిని గుర్తించి పథకాలకు అవసరమైన సర్టిఫికెట్స్ వారి వద్ద లేకపోతే ధరఖాస్తు చేయించాలన్నారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించి వారికి అర్హులైన వారికి సర్టిఫికెట్స్ ను సిద్ధం చేయించి, మీ ఏరియా పరిధిలో మీకు కేటాయించిన తేదిలో జరిగే క్యాంపుకు వారిని ఆహ్వానించి సర్టిఫికెట్స్ ను అందజేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి వారితో మాట్లాడిన తరువాత వారి ఫోటో ఖచ్చితంగా అప్లోడ్ చేయాలని కమిషనర్ హరిత తెలియజేసారు. కమిషనర్ వెంట డి.ఎఫ్.ఓ.శ్రీనివాసరావు,సెక్రెటరీలు, వాలంటీర్లు ఉన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు ముగిసిన రెండు వారాల ఓరియంటేషన్ ప్రోగ్రాం



కుప్పం, జూన్ 24, మనం న్యూస్: పాలిసెట్ -2023 ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థులకు సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక డాక్టర్ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జూన్ 12నుండి 24 వరకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ను నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్నాథరావు తెలిపారు ఈ ప్రోగ్రాం లో కళాశాల సిబ్బంది విద్యార్థులకు సాంకేతిక విద్య ఆవశ్యకత ఉపయోగాలు ప్రణాళికలు మరియు విద్యార్థుల సౌకర్యాలు గురించి వివరించారు ప్రతిరోజు ఒక కొత్త విషయంపై అవగాహన కల్పించారు అదేవిధంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్రంలో ఎన్. బి ఏ గుర్తింపు పొందిన అత్యుత్తమ కళాశాల అని కళాశాలలో గల ట్యాబులు వాటి సౌకర్యాలు ఉపయోగాలు గురించి సిబ్బంది వివరించారు పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులు చదివిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక ద్వారా అత్యుత్తమ కంపెనీలో ఉద్యోగములు త్వరితి గతిని లభిస్తాయని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాత విద్యార్థులకు చేకురుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి డాక్టర్ సయ్యద్ హుస్సేన్ కోఆర్డినేటర్ గా నియమించబడ్డారు అదేవిధంగా 10వ తరగతి సప్లిమెంటరీ లో పాసై పాలిసెట్- 2023 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారు జూలై 3 వ తేదీ లోపల ప్రాసెసింగ్ ఫీజు కట్టి పలమనేరు ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కావచ్చు అని తెలిపారు కనుక విద్యార్థులు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథరావు తెలిపారు.

## పెద్దపాళ్యంలో జగనన్న సురక్ష

ములకలచెరువు, జూన్ 24, మనం న్యూస్ : మండలంలోని పెద్దపాళ్యం పంచాయతీలో శనివారం డిఎల్డిఓ లక్ష్మీ పతి, ఎంపిడిఓ జి.అశ్వని, ఎంపీపీ సాయి లీలా ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఇంటింటికీ వెళ్లి శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందా లన్న లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టారు. తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికిం కేమైనా సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హోల్ డివిజన్, ఇన్కమ్ మొదలైన 11 రకాలు ధ్రువీకరణపత్రాలు) అవసరమైతే సర్వీస్ ఫీజు లేకుండా వాటిని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మరియు సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తున్న జగనన్న సర్కార్

• ఎమ్మెల్యే బిఎంఎస్ఆర్




శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్లక్షణంగా పాఠశాలను కూల్చి పిల్లలకు బడి లేకుండా చేశారని , పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గతం లో ఎన్నడూ లేని విధంగా విద్య కు జగనన్న సర్కార్ పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే బియ్యపు మ. దుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణ మారుమూల ప్రాంతమైన బీ ఎంస్సార్ వాటర్ హౌస్ కాలనీలో సుమారు 65 లక్షల రూపాయలతో కార్పొరేట్ స్కూల్లో దీటుగా అత్యాధినిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ, గత పాలకుల్లాగా తాను మాటలు చెప్పే ఎమ్మెల్యే కాదని పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ప్రారంభించడం చాలా సంతోషంగాఉందన్నారు.ఐదు కోట్ల విలువగల భూమిలో అత్యాధునిక హంగులతో, పిల్లలకు నూతన డస్కులు అలాగే డ్రైనేజ్ సిస్టం, కూడా ఆధునికతతో ఏర్పాటు చేశామన్నారు,ఆట స్థలం కూడా త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.తమ కాలనీ వద్దనే నూతన పాఠశాలను ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులుహర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు,శెట్టిపల్లి సురేష్, వయ్యాల కృష్ణారెడ్డి, తీగల చిన్న, కంట ఉదయ్ కుమార్,ఎత్తి రాజులు,అరవింద్ రెడ్డి,ముత్యాల వెంకట కృష్ణ,ధన, జలకం ముని,కళ్యాణ్, సూరి,చలం,సురవారి సురేష్,చింతామణి పాండు,పసల సుమతి,రుసేంద్రమని, ధనలక్ష్మి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనూ భక్తుల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించాలి

• టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



తిరుపతి(టీటీడీ),జూన్ 24, మనం న్యూస్: తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల్లోనూ గార్బేజ్ బ్యాగులు ఏర్పాటుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో శనివారం సీనియర్ అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఘాట్ రోడ్లు, నడకదారుల్లో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న శ్రీనివాస సేతు పనులను పూర్తి చేసేందుకు రైల్వే అధికారులు, స్మార్ట్ సిటీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చీఫ్ ఇంజినీర్ ను ఆదేశించారు.తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ధ్యాన మందిరం పనులను నిర్దేశిత వ్యవధిలోపు పూర్తి చేయాలని ఈవో సూచించారు. తిరుమలలో విద్యుత్ మీటర్ల ఏర్పాటు పనులను జూలై లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. నెయ్యి ప్లాంట్ యంత్రసామగ్రి ఏర్పాటు, ఇతర పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్, గోశాల అధికారులకు సూచించారు. ఎస్వీబీసీలో ప్రసారం చేసేందుకు వీలుగా వేద విజ్ఞాన తరంగిణి పేరుతో ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో రూపొందిస్తున్న ఎపిసోడ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ప్రసారం చేసేందుకు ఎస్వీబీసీ రూపొందిస్తున్న భారతీయ విజ్ఞాన ధార కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్విమ్స్ ఆసుపత్రిలో పెండింగులో ఉన్న ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని కోరారు. టీటీడీ పరిధిలోని అన్ని ఆసుపత్రుల్లో రోగులకు, సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించేందుకు క్యాంటీన్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్షలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం,ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్ కుమార్, ఎఫ్ ఏసిఎఓ బాలాజీ,చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జల కుటుంబసభ్యులను పలకరించిన నందమూరి రామకృష్ణ

శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ శనివారం శ్రీకాళహస్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అయన ఊరందూరు గ్రామానికి చేరుకున్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణరెడ్డి కుటుంబ సభ్యులను పలకరించారు. బొజ్జల బృందమ్మ అయన కు స్వాగతం పలికి తేనెటి విందు ఏర్పాటు చేసారు, ఈసం దర్భంగా రామకృష్ణ గోపాలకృష్ణరెడ్డి జ్ఞాపకాలను పంచుకున్నారు. బొజ్జల బృందమ్మ స్థానిక టీడీపీ నాయకులను రామకృష్ణ కి పరిచయం చేశా రు.రానున్న ఎన్నికలలో సుధీర్ బాబు గెలుస్తారని చంద్రబాబు నా యుడు ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు.ఎన్నికలకు శ్రీకా ళహస్తికి రానున్నట్లు రామకృష్ణ తెలిపారు.కార్యక్రమం లో టీడీపీ నాయ ుకులు విజయకుమార్ పాల్గొన్నారు.



## టిడిపి లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా పని చేయండి

• ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



రామకుప్పం, జూన్ 24, మనం న్యూస్ : రామకుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ కుప్పం నియోజక వర్గంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని శాసనమండలి సభ్యుడు, కుప్పం సమన్వయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ టి. డి. పి కుటుంబ సభ్యులతో సమావేశమై రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడుని లక్ష్య ఓట్లు మెజార్టీ లక్ష్యంతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ఏరియా, క్లస్టర్, బూత్ కమిటీకన్వీనర్ల ,పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాల వల్ల ప్రజానీకం దిక్కుతోచని స్థితికి చేరుకున్నారని, రోజురోజుకు వైకాపా శ్రేణులు దోచుకోవడం దాచుకోవడం, అరాచకాలు తప్ప ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు టి.డి.పి, పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా కృషిచేసి వైకాపా వైఫల్యాలను అరాచక పాలనను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రెడ్డి, రాజుపేట నర్సింహులు, మాజీ వైస్ ఎంపీపీ చిన్ని కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సీతాపతి, ముఖ్య నేతలు పత్ర నారాయణ ,గంటలప్ప గౌడు, రామమూర్తి, రామకృష్ణ, రమేష్ బాబు, మహమ్మద్ రఫీ, జయశంకర్ ,మనోహర్, గజేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షులు విశ్వనాథ్, వెంకటాచలం,టి. వి రవి,విజయ్ కుమార్ రెడ్డి, బిఎస్ మంజునాథ్, పత్రసత్య, సుబ్రి, ఆదిల్, భాస్కర్, జ్ఞాన శేఖర్ రెడ్డి, భానుమూర్తి, చెల్లి గాని పల్లి సురేష్, ముదనపల్లి మురళి, కొల్లుపల్లి విజయ్, వెంకట్రాంరెడ్డి, తెలుగు మహిళ పద్మమ్మ, తిరుపతమ్మ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మహారాష్ట్ర ఎంపీ శ్రీకాంత్ సిండే



శ్రీకాళహస్తి, జూన్ 24, మనం న్యూస్: మహారాష్ట్ర సీఎం ఎక నాథ్ షిండే కుమారుడు ఎంపి శ్రీకాంత్ షిండే కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరునిదర్శించుకున్నారు. ముందుగా వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వారితోపాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు సౌరవ్, బీజేపీ ఎంపి సీఎం రమేష్ తమ్ముడు రాజేష్ దంపతులు పాల్గొన్నారు.

# పట్టణం నడిబొడ్డున జింక మృతి

- జింక మృతిపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు....
- పశు వైద్యశాలలో పంచనామా తదనంతరం సంబంధిత
- అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సహకారంతో ఖననం





గోరంట్ల, జూన్ 24, మనం న్యూస్ : పట్టణ నడిబొడ్డున రద్దీ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున జింక అనుమానాస్పదంగా మతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ప్రజల ద్వారా విలేకరులకు తదితరులకు తెలిసిన వెను వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. తదనంతరం స్థానిక పశు వైద్యశాల లో పంచనామ తర్వాత అటవీశాఖ ఆధ్వర్యంలో ఖననం కాల్చి వేశారు. ఈ సంఘటనకు సంబంధించిన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. వివరాల్లోకెళ్తే పట్టణంలోని రెడ్డి వారి వీధిలో పెద్దమసీద్ సమీపంలో ఉదయం 5 ఐదు గంటల సమయంలో జింక అనుమానాస్పదంగా మతి చెందింది. ఈ అనుమానాల్లో ఒకటి... కుక్కల దాడిలో జింక మతి చెంది ఉంటుందని, దారి తప్పి జింక గ్రామంలోకి పరుగులు తీసుకుంటూ వచ్చిన సందర్భంలో కుక్కలు వెంటాడంలో కుక్కలు దాడిలో జింక మతి చెంది ఉంటుందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు.. కొందరు వ్యక్తులు జింకలను వేటాడి వాటి మాంసాన్ని అమ్ముకుంటూన్నారని కొందరి అనుమానం.

**ఈ సంఘటనపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గిరీష్ వివరణ అడగగా...**

బీట్ ఆఫీసర్ గిరీష్ మాట్లాడుతూ...పట్టణం లోని స్థానిక విలేకరి జింక మతి చెందిన సంఘటన తెలపడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే జింక చనిపోయి పడివున్నదని. వెంటనే స్థానిక పశు వైద్యశాలకు తరలించామనిబీట్ ఆఫీసర్ గిరీష్ తెలిపారు.పట్టణం లోకి ఎలా వచ్చి ఉంటుందని గిరీష్ ని వివరణ అడుగగా, పట్టణ సమీపంలో ఉన్న రావి కుంట లో నీళ్ల తాగుటకుతరచుగా వస్తూ ఉంటాయని, అసమయంలో దానిని కుక్కలు చూసి తరమూ కుంటూ పట్టణంలోకి వచ్చి ఉండవచ్చునని కుక్కల దాడిలో జింక చనిపోయి ఉండవచ్చునని వారు తెలిపారు. ఈ విషయంపై స్థానిక పశువైద్యాధికారి ఏడి శ్రీనివాసులు వివరణ అడగగా... అటవీ శాఖ అధికారులు మతి చెందిన జింకను తీసుకొచ్చిన తర్వాత జింక మతదేహానికి పోస్టుమార్టం నిర్వహించామని, జింక జింకపై ఏవి దాడులు కావని, జింక దేహంలో ఎడమవైపు మక్కి భాగంలో బలమైన ఏదో దెబ్బ తగలడం వల్ల అక్కడ లోపలి భాగంలో రక్తము కారణం వల్ల జింకమతి చెందిందని పశు వైద్యాధికారి తెలిపారు. ఏది ఏమైనా పట్టణం నడిబొడ్డున వన్యప్రాణి అయిన జింక మతి చెందడంపై పట్టణమంతా పలు అనుమానాలకు దారితీసింది. ఈ విషయంపై సంబంధిత అధికారులు ప్రజల అనుమానాన్ని నివత్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. పంచనామ తదనంతరం జింక మతదేహాన్ని పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్లు తీసుకుని వెళ్లి మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న కట్ల మిషన్ వద్ద ఫారెస్ట్ ఆఫీసర్ గిరీష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఖననం చేశారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి



పరిగి, జూన్ 24, (మనం న్యూస్) : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ నరేంద్ర నిషా డిజైన్స్ దగ్గర ఆటో డ్రైవర్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, ప్రతి డ్రైవరు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని డ్రైవర్లను హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ, మితిమీరిన వేగంతో ప్రయాణిస్తే ఆటోలను సీజ్ చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## నిర్ణీత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలి



రాప్తాడు, జూన్ 24, మనం న్యూస్ : ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను మండలాధికారులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉమా మహేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం రాప్తాడు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారి ఉమా మహేశ్వరి మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేసి నిర్మిస్తున్నారన్నారు. లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అధికారులు కాలనీలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. వీధిలైట్లు వెలిగించాలన్నారు .ఇంటి నిర్మాణాలను పరిశీలించి సూచనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజ్ ,హౌసింగ్ ఏఈ దేవరకొండ రామ్మూర్తి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, వైకాపా మండల కన్వీనర్ శేఖర్, కాంట్రాక్టర్ చంద్ర, వైకాపా నాయకులు చింతకాయల జయన్న పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలి



రాప్తాడు, జూన్ 24, మనం న్యూస్ : రాప్తాడు మండలంలోని మహిళా పోలీసులు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించి సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కరించాలని రాప్తాడు ఎస్సై ఆంజనేయులు సూచించారు. శనివారం రాప్తాడు పోలీస్ స్టేషన్లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. స్థానికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఉన్నతాధికారులకు తెలిపి వెంటనే పరిష్కరిస్తామన్నారు. బాలికలందరూ ఉన్నత చదువులు చదువుకునేలా తెలియ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలందరితో మమేకమై పని చేసినప్పుడు గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను విజయవంతం చేయాలి : ఎంపీపీ



చిలమత్తూరు, జూన్ 24, మనం న్యూస్ : అర్హత ఉన్న ప్రతి వ్యక్తికీ సంక్షేమ ఫలాలు అందించడమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని, దానిని నెరవేర్చేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు. శనివారం రోజున ఆయన వీరాపురం గ్రామ సచివాలయంను సందర్శించారు. సచివాలయ ఉద్యోగుల మరియు వాలంటీర్ల హాజరును పరిశీలించారు. అన్ని రకాల సంక్షేమ పథకాల అమలు మీద రివ్యూ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న జగనన్న సురక్ష ప్రోగ్రాం మీద సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు పలు సూచనలు ఇచ్చారు. ఖచ్చితంగా ప్రతి ఒక్క లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి ఎవరికైతే సంక్షేమ పథకాలు అందలేదో అటువంటి వారిని గుర్తించాలన్నారు. వారికి లబ్ది చేకూరేలా తగు చర్యలు తీసుకొని జగనన్న సురక్ష ప్రోగ్రాంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ ఎల్ లక్ష్మీపతి రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కేశవ మూర్తి, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు కుల్లాయప్పకు ఘనంగా సన్మానం

- యర్రగుంట గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ



కణేకల్, జూన్ 24, మనం న్యూస్ : మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు పవన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బదిలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ (విజయ్ జయపాల్) హాజరయ్యారు. అనంతరం ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కుల్లాయప్పను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు హనుమంతు మాట్లాడుతూ ఉపాధ్యాయులు లేనిదే విద్య లేదు విద్య లేనిదే వైద్యం, ఉద్యోగం, జ్ఞానమే లేదు మనల్ని కన్నా తల్లిదండ్రులు జీవం పోస్తే. ఉపాధ్యాయులు విద్యా రూపంలో చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం అనే వెలుగును నింపి కొంతమంది జీవితాలలో వెలుగు నింపుతారు. విద్య లేనిది ఉద్యోగం లేదు, విద్య లేనిదే సకల సంపదలు దరిచేరే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి గురువులు ఎందరో వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కుల్లాయప్ప బదులు కావడం ఒకవైపు బాధాకరమైతే మరోవైపు ఆయనను మా చేతుల మీదుగా సన్మానిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యా కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు ప్రధానోపాధ్యాయుడు కుల్లాయప్పను పూలమాలతో, సాలవలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహనా బేగం అశ్విని సాయి వైష్ణవి ఉపాధ్యాయులు పవన్ నాగభూషణం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మాజీ ఎమ్మెల్యే విశ్వ కుటుంబం



ఉరవకొండ, జూన్ 24, మనం న్యూస్ : తిరుమల శ్రీవారిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కుటుంబం దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ విరామ సమ యంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆయన సతీమణి భువ నేశ్వరి, వారి తనయు డు,యువనేత వై. ప్రణయ్ రెడ్డి, విశ్వ సోదరుడు, ఉరవకొండ వైస్ ఎంపీపీ వై. శ్రీనాత్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు మాజీ ఎమ్మెల్యేకి ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

- ఆందోళనకరంగా మరొకరి పరిస్థితి
- నలుగురికి గాయాలు



చిలమత్తూరు, జూన్ 24, (మనం న్యూస్) : మండల పరిధిలోని టేకులోడు క్రాస్ వద్ద శనివారం నాడు ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో, ఫార్చునర్ వాహనాలు ఢీ కొన్న ఘటనలో ఇద్దరు మతి చెందారు. మరో 5మంది హిందూపురం ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం ఉదయం 9.40 నిమిషాలకి టేకులోడు స్కూల్ క్రాస్ వద్ద హిందూపురం వైపు నుంచి బొలెరో పికప్ వాహనం చిలమత్తూరు గ్రామంలోకి వెళ్లే మలుపులో క్రాస్ చేస్తుండగా, అదే సమయంలో కొడికొండ చెక్ పోస్ట్ వైపు నుండి బైపాస్ రోడ్‌లో లేపాక్షి వైపు వెళ్తున్న ఫార్చునర్ కారు బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొంది. బొలెరో వాహనంలో ఉన్న పాతచామలపల్లికి చెందిన మధు అక్కడిక్కడే మతి చెందారు. బొలెరో ఉన్న మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన హిందూపురం హాస్పిటల్ కు చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పాతచామలపల్లికి చెందిన శంకర్ రెడ్డి చనిపోయినాడు. బోలెరో వాహనం డ్రైవర్ చికిత్స పొందుతున్నాడు. ఫార్చునర్ కారులో ఉన్నటువంటి నలుగురు వ్యక్తులకు గాయాలు కాగా, వారు కూడా హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండల పరిధిలోని పాత చామల పల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటనపై కేసు నమో దు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చైతన్య రథయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి సునీత

- రేపు రాప్తాడు నియోజకవర్గంలో బస్సు యాత్ర
- టిడిపి నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటన



రాప్తాడు, జూన్ 24, మనం న్యూస్ : భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లడానికి చేపట్టిన ''చైతన్య రథయాత్ర'' ఈనెల 26వ తేదీన రాప్తాడు నియోజకవర్గం లో సాగనుంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత బస్సు యాత్ర సాగనున్న రూట్లలో పర్యటించారు. రాప్తాడు నియోజకవర్గకేంద్రం నుంచి కనగానపల్లి మండలం మీదుగా రామగిరి మండలం, పేరూరు గ్రామం వరకు బస్సు యాత్ర సాగనుంది. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి రాప్తాడు, రామినేపల్లి, గొందిరెడ్డిపల్లి, యర్రగుంట, బండమీదపల్లి, రాంపురం, కనగానపల్లి గ్రామాలలో పర్యటించి.. బస్సుయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. బస్సు యాత్ర సాగే రూట్లలో బహిరంగ సభలు కూడా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి భారీగా పార్టీ శ్రేణులు వచ్చేలా సన్నాహాలు చేస్తున్నారు. టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు తరలిరావాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు నిచ్చారు. ముఖ్యంగా గత తెదేపా ప్రభుత్వంలో మనం చేసిన అభివద్ధిని, ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో స్థానికంగా ఉన్న సమస్యలను తెలిపేలా బస్సు యాత్ర సాగుతుందని వివరించారు. ఎక్కడికక్కడ స్థానిక సమస్యలను తెలియజేయడంతో పాటు టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# ఆవులను సంరక్షించాలి





- విశ్వహిందూ పరిషత్

చెన్నేకొత్తపల్లి, జూన్ 24, మనం న్యూస్ : మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శివాలయము నుండి వందే మాతరం, కాపాడుదాం కాపాడుదాం గోమాతను కాపాడుదాం, గోవు మాతాకు జై అంటూ ర్యాలీ నిర్వహించారు. పశువుల ఆసుపత్రి సిబ్బందికి పోలీసు సిబ్బంది, మండల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ ఎమ్మార్వో అనురాధకు వినతి పత్రం సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ, హిందువుల ఆరాధ్య దైవం గా పూజించే గోమాతను గోవులను అక్రమ రవాణా గోవు హత్య ఇదే నిషేధించాలని తెలిపారు. రసాయనిక ఎరువుల వల్ల మానవులకు ఆరోగ్యాలు క్షీణించి 50 సంవత్సరాలకే జీవితం పూర్తి అవుతుంది అదే పూర్వీకులు ఆవు గోవు నుంచి వచ్చే మలము మూత్రము పాడి పంటలకు వేసి వాటినుండి వచ్చిన ధాన్యాలను తినడం వల్ల నూరు సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండేవారని తెలిపారు. హిందూ సోదరులందరూ ఆవును పూజించాలని తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన గోవధ నిషేధ చట్టం 1977%% జీవోను అమలు చేయాలని తెలిపారు ,ఈ కార్యక్రమంలో మాత గోశాల వ్యవస్థాపకులు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి, టీటీడీ ధర్మాచార్యులు వెంకటేశులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు గోవిందరాజులు, కార్య దర్శి నీరుగంటి హేమాద్రి, కార్యదర్శి బొగ్గు రామకష్ణ, బజరంగ్ దళ్ పార్నపల్లి మారుతి, గోరక్ష అనిల్ ,గార్లదిన్నె భాస్కర్, తలారి సిద్దేశ్వర ,బొగ్గు ఆక్కులప్ప మరియు చెన్నేకొత్తపల్లి న్యామద్దల హైందవ సోదరులు పాల్గొన్నారు.

## ఫీజు రెగ్యులేషన్ కమిటీని పట్టిష్టంగా అమలు చేయాలి

ఓర్వకల్లు, జూన్ 24, (మనం న్యూస్) : జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి సునందకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అధికమైందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను వసూలు చేయకుండా విద్యాసంస్థల యజమాన్యాలే స్వయంగా ఫీజులు ప్రకటించుకొని ఇష్టానుసారంగా లక్షల రూపాయలు వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రవేశ ఫీజును మొదలుకొని కాషన్ డిపాజిట్, దోబీ, పాకెట్ మనీ తదితర పేర్లతో ఫీజులు వసూళ్ళు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను రక్తం పీల్చే జలగల్లా పట్టి పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ప్రభుత్వం ముద్రించిన పాఠ్య పుస్తకాలను కాకుండా కార్పొరేట్, ప్రైవేట్ సంస్థల వారు స్వయంగా ముద్రించిన పుస్తకాలనే కొనాలని దాదాపు రూ.10 నుంచి రూ.15 వేల వరకు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు, వలి, అశోక్, అభి, నవదీప్, శేషాద్రి, గోవర్ధన్ పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి



నంద్యాల ప్రతినిధి, జూన్ 24, మనం న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థి చదువు బాధ్యత అంతా మీ జగన్ మావయ్య చూసుకుంటున్నారని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేఎస్ఎం మున్సిపల్ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో ఆల్ మైనార్టీస్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నంద్యాల డివిజన్ పరిధిలోని ఉర్దూ మీడియం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీసా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, డిక్షనరీ అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు, ప్రోత్సాహం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులను అతిథులు సన్మానించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అందుకోవాలని నంద్యాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధానంగా విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించి అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఓటు హక్కు లేని విద్యార్థులతో అవసరం లేదని విస్మరించారని తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో బాగుండాలంటే విద్య ఒక్కటే మార్గమని తలచిన సీఎం జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల బంగారు చదువులకు ఎవ్వరూ, మరెక్కడా వ్యయం చేయనంతగా ఖర్చు చేశారని తెలిపారు. మీ జగన్ మావయ్య మీ చదువులకు ఎంత ఖర్చయినా వెనుకాడడని నిరూ పించారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, నాడు నేడు ద్వారా పాఠశాలలు, కళాశాలల ఆధునీకరణ, నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. దేశ చరిత్రలో విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని, ఇటువంటి విజన్ ఉన్న సీఎం ను మరెన్నడు చూడలేమని తెలిపారు. అలాగే నంద్యాల నియోజక వర్గంలో విద్యాభివద్ధికి ఆర్డిటీ వారి సహకారంతో 3.5 కోట్లతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన తరగతి భవనాల నిర్మాణం, ఏపీ మోడల్ నిర్మాణం పనులు ప్రారంభం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఆడిటోరియం, ఉర్దూ కళాశాల స్థల సేకరణ, నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ ప్రారంభం, ఐటిఐ కళాశాల ఏర్పాటు, అనేక పాఠశాలల రూపురేఖలను మారుస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు చేపట్టారు. ఉర్దూ కళాశాల అధ్యాపకుల నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉన్నత స్థానంలో ఉండాలంటే మనమిచ్చే ఆస్తి ఒక్కటేనని అది చదువు మాత్రమేనని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ బడుల్లో డిజిటల్ పాఠాలు బోధించే విధానం అమల్లోకి రానుందన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డా రాజశేఖర రెడ్డి ముస్లిం మైనార్టీ లకు 4శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ఫీజ్ రీయింబర్స్ మెంట్ కల్పించారని పేర్కొన్నారు. తండ్రి బాటలోనే అంతకు మించిన కార్యక్రమాలను జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షా వలి, కౌన్సిలర్ అబ్దుల్ మజీద్, కో ఆప్షన్ మెంబర్ సలాముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్దం శివరాం, స్కూల్ హెచ్ఎం అసదుల్లా హుస్సేన్, ఆల్మేవా ప్రతినిధులు అబులైజ్, ఇమ్రాన్ పాష, మాలిక్ బేగ్, ముర్తుజ, అమీరుద్దీన్, షేక్ మహమ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : టిజి భరత్



కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 12వ వార్డు పరిధిలోని బాపూజీ నగర్లోని టీజీవి కల్యాణ మండపంలో శాంతిరామ్ హాస్పిటల్ సౌజన్యంతో కె.జె గంగాధర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని టిజి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేల రూపాయలు ఖర్చుపెట్టి వైద్య పరీక్షలు చేపించుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోకుండా ఎక్కడైతే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటారో వాటిని సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే ముందుగా తెలుసుకొని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. మనిషి జీవితంలో కళ్ళు ఎంతో ముఖ్యమని, కంటి పరీక్షను చేపించుకోవడం వల్ల మనిషిలోని ఇతర రోగాలు సైతం బయటపడే అత్యాధునిక టెక్నాలజీ వచ్చిందన్నారు. ఇక కర్నూలు ప్రజల ఆరోగ్యాలను దష్టిలో ఉంచుకొని తాము కూడా టీజీవి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. కరోనా వ్యాధి వచ్చిన తర్వాత పెరిగిపోయిన గుండె జబ్బులను దష్టిలో పెట్టుకొని ఇవి చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన ప్రాంతాల్లో కళ్ల అద్దాలు కావలసిన వారికి తమ టీజీవి సంస్థల తరుపున ఉచితంగా అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఈశ్వర్ రావు, చిన్న పెంచులయ్య, ఆనంతయ్య, మాధవరాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్

- అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన శిబిరం



కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎన్. శ్రీనివాస రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్, న్యాయ సేవ సదన్ నందు అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సదస్సు లో వాయు మార్గం, జల మార్గం, రహదారుల ద్వారా ప్రయాణీకులను సరుకులను రవాణా చేసే సేవలు సౌకర్యాలు, తంతి, తపాలా, టెలిఫోన్ సేవలు. విద్యుచ్ఛక్తి, కాంతి, నీరు ప్రజలకు సరఫరా చేసే సంస్థలు. ప్రజా రక్షణ, పారిశుధ్యం. వైద్య శాలలు, చికిత్సలయాలలో అందించే ఆరోగ్య సేవలు, జీవిత భీమా సేవలు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం. విద్య, విద్యా సంస్థల సేవలు. గహములు, రియల్ ఎస్టేట్ సేవలకు సంభందించి, వినియోగదారులకు, ఆయా సంస్థలకు గల వివాదములను కోటి రూపాయలు పరిధి వరకు ఎటువంటి కోర్టు ఫీజు ఖర్చు లేకుండా సత్వరంగా పరిష్కరించుటకు గాను ప్రజా ప్రయోజనాల శాశ్వత పీఠమును ఏర్పాటు చేశారు. కోర్టులో వ్యాజ్యము దాఖలు చేయకముందే ఈ శాశ్వత పీఠమును ఆశ్రయించవచ్చునని తెలియజేశారు. ప్రజా ప్రయోజనాల శాశ్వత న్యాయపీఠము సామరస్య పూర్వక పరిష్కారాన్ని సూచించే సంస్థ అయితే ఉభయ పార్టీలు ఏకాభిప్రాయానికి రాకపోతే శాశ్వత లోక్ అదాలత్, కేసులోని పూర్వాపరాలను సమీక్షించి విచారణ చేసి తీర్పు చెప్తుంది. ఈ తీర్పు పై అప్పీలు ఉండదు. ఫిర్యాదు దాఖలు చేసుకొనువారు నేరుగా శాశ్వత ప్రజా న్యాయపీఠము, పర్మినెంట్ లోక్ అదాలత్ ఆఫీసు పనివేళలలో దాఖలు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, శ్రీనివాస రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికీ లబ్ధి

- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో - ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పాలనలో ప్రతి పేద కుం టుంబానికి లబ్ధి చేకూరిందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక 13వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బంగారుపేట ప్రాంతాల్లోని వీధుల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. తర్వాత వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదే శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, మాట్లాడు తూ పథకాల ద్వారా కల్పిస్తున్న లబ్ధిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు ఎవరి సిఫార్సులు అవసరం లేదని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు లేదా ఇంటికి వచ్చే వలంటీర్లను సంప్రదిస్తే చాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి, పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలి




నంద్యాల ప్రతినిధి, జూన్ 24, మనం న్యూస్ : నంద్యాల పట్టణంలో డివైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నంద్యాల లో పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేట్ హాస్టలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వినీత్, సంజయ్, శ్రీను, ప్రవీణ్, గౌతమ్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాటాడుతూ నంద్యాల పట్టణంలో ప్రైవేట్ హాస్టల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టం వచ్చినట్టుగా ప్రైవేట్ హాస్టల్లో నడుపుతున్నారని ఇక్కడి నుంచో వచ్చి ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు అదే విధంగా కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులు ఆసరా చేసుకుని కొత్త కొత్త పేర్లతో రోజుకు ఒక్క హాస్టల్లో పెడుతూ వాటిలో ఒక్కొక్కరికి వేలకు వేలు ఫీజు తీసుకుంటూ నడుపుతున్నారు. అదే కాకుండా ఒక రూమ్ లో ఐదు నుంచి 6 మంది పెట్టి ఇరుకు రూమ్ లో నడుపుతున్నారు. అదేవిధంగా కనీసం రోజు వారి మెనోకార్డు కూడా ఏమాత్రం పెట్టకుండా నడుపుతూ ఉన్నారు. మరి కొన్ని హాస్టల్లో సమయానికి భోజనం పెట్టక పెట్టిన భోజనం బాగోలేక విద్యార్థులు యువతీ యువకులు ఇబ్బంది పడుతున్నారు. కాలేజీలోకి వెళ్లే విద్యార్థులు ఉన్న హాస్టల్లో ఈరోజు టిఫిన్ బాగాలేదు భోజనం బాగా లేదని చెబితే తింటే తిను లేకుంటే లేదు అని వారిని అనడం వాళ్లు మనోవేదనకు గురవుతున్నారు. ఇవన్నీ ప్రైవేట్ హాస్టల్లో ఇంత జరుగుతున్న ఎందుకు అధికారులు స్పందించడం లేదని భారత ప్రయాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) గా అడుగుతున్నామని తెలిపారు. అదే విధంగానే నంద్యాల పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేటు హాస్టల్ లో ఉన్నాయి. వాటికి ఎటువంటి పరిమిషన్లు ఇచ్చారు ఇచ్చి ఉంటే ఎన్ని హాస్టళ్లకు పర్మిషన్ ఇచ్చారు ఇచ్చిన హాస్టల్లో నిబంధనలు పాటిస్తూ నడుపుతున్నారా లేదా అని ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. అదేవిధంగానే నంద్యాల బ్యాంకు కోచింగ్ దగ్గర ఉన్న ప్రైవేట్ హాస్టల్ లో అయితే వీధి వీధికి ఐదు నుంచి ఆరు హాస్టల్లో ఉన్నాయి. వాటికి కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారు వాటికి పరిమిషన్లు ఉన్నాయా లేవా అని అధికారులను ప్రశ్నిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హాస్టల్లో ఒక్కొక్క రూముకు ఐదు నుంచి 6 మందిని ఉంచి వాళ్ళ దగ్గర నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. అదే విధంగా భోజనం మెనూ కార్డు ఏ హాస్టల్లో కూడా పెట్టినటువంటి పరిస్థితి లేదు కొన్ని హాస్టల్లో అయితే రాత్రిపూట మిగిలిన పొద్దున పూట మధ్యాహ్నం పూట పెడుతున్నారని వారు ఆవేదన గురవుతున్నారని తెలిపారు. అదే విధంగానే కొన్ని ప్రైవేట్ కళాశాలలో నిర్వహిస్తున్న హాస్టల్లో కూడా భోజనం విషయంలో సరిగ్గా పెట్టడం లేదని మధ్యాహ్నం రాత్రి పెట్టే భోజనంలో సున్నపు వంటివి కలుపుతున్నారని విద్యార్థులు ఆవేదన గురవుతున్నారని నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. తక్షణమే ఈ సమస్యల పైన అధికారులు స్పందించి పరిమిషన్ లేకుండా నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్టు నడుపుతున్న ప్రైవేట్ హాస్టలపైచర్యలు తీసుకోవాలని లేని యెడల ఆందోళనలు చేపట్టాల్సిన వస్తుందని.

## రాష్ట్రస్థాయి అట్యా పట్యా పోటీలలో రాణించాలి

- ఒలింపిక్ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు



కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : అట్యా పట్యా అనే క్రీడా ప్రాచీన కాలం నాటిదని అయితే నేడు నియమ నిబంధనలతో కూడడంతో స్పోర్ట్స్ అథారిటీ, కేంద్ర యువజన, క్రీడల శాఖలో చేరీ పోవడంతో విద్య, ఉద్యోగ అవకాశాలకు అవకాశం కల్పించిందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సాధన చేసి ఉపయోగించుకోవాలని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు కోరారు. శనివారం స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆచార్య ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జూలై ఒకటి నుంచి మూడో తేదీ వరకు తునిలో జరిగే రాష్ట్రస్థాయి అత్య పత్య ఛాంపియన్షిప్ లో జిల్లా క్రీడా కారులు రాణించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విలువిద్య అసోసియేషన్ కార్యదర్శి నాగరత్నమయ్య, నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వంశికష్ణ, రెజ్లింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చిట్టిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నలుదిశలా నగరాభివృద్ధి

- 26 తీర్మానాలకు స్థాయీ సంఘం అమోద ముద్ర
- అభివద్ధి పనులకు రూ.8.30 కోట్లు కేటాయింపు
- నగరంలోని 47 బస్ షెల్టర్ల ఆధునీకరణకు గ్రీన్ సిగ్నల్
- కిడ్స్ వరల్డ్ కూడలిలో టవర్ క్లాక్ నిర్మాణం



కర్నూలు, జూన్ 24, మనం న్యూస్ : నగరంలో నలుదిశలా అభివద్ధి విస్తరిస్తున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య పేర్కొన్నారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్లో స్థాయీ సంఘ సమావేశం జరిగింది. కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, సభ్యులు పల్లవి, సాన శ్రీనివాసులు, వైజ అరుణ, మల్లికాబేగం, రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 26 తీర్మానాలను ఆమోదించగా, రూ.8.30 కోట్ల రూపాయలను వివిధ అభివద్ధి పనులకు కేటాయించారు. ఇందులో ప్రధానంగా నగరంలో ఉన్న 47 బస్ షెల్టర్లకు మరమ్మతులు, మాంసపు వ్యర్థాలను సేకరించేందుకు టెండర్ పిలుచుట, పలు వార్డుల్లో వివిధ అభివద్ధి పనులకు నిధుల కేటాయింపు వంటివి ప్రధానంగా ఉన్నాయి. సమావేశంలో ఎం.హెచ్.ఓ. విశ్వేశ్వర రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, డిసిపి మోహన్, ఎంఈలు శేషసాయి, షాకీర్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సినియర్ అసిస్టెంట్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని ప్రధానమైనవి :-**

1. ఎపియస్ఆర్టిసి సూచించిన 47 బస్ షెల్టర్ల ఆధునీకరణకు టెండర్ పిలుచుట. 2. చికెన్, మటన్, చేపల అంగళ్ళ నుంచి వచ్చే వ్యర్థాలను సేకరించు వారి గడువు ఈ ఏడాది 25తో ముగిసినందున మళ్ళీ టెండర్ పిలుచుట. 3. 15 ఎం.ఎల్.డి. వద్ద జనరేటర్ కొనుగోలుకు రూం నిర్మాణానికి రూ.62 లక్షలు కేటాయింపు 4. అల్లూరి సీతారామరాజు నగర్ నందు కెసి కెనాల్ ఇరువైపులా రూ.50 లక్షలు కేటాయింపు. 5. బుధవారపేటలో మెడికల్ కాలేజీ నుండి స్మశానం వరకు రూ.49.80 లక్షలతో 150 డబ్ల్యూ. ఎల్.ఈ.డి. లైటింగ్ ఏర్పాటుకు ఆమోదం. 6. కిడ్స్ వరల్డ్ కూడలిలో టవర్ క్లాక్ ఏర్పాటుకు రూ.50 లక్షలు కేటాయింపు. వార్డుల్లో అభివద్ధి పనులకు : నగరంలోని 17వ వార్డుకు రూ.35 లక్షలు, 19వ వార్డుకు రూ.75 లక్షలు, 20వ వార్డుకు రూ.30 లక్షలు, 21వ వార్డుకు రూ.50 లక్షలు, 31వ వార్డుకు రూ.35 లక్షలు, 35వ వార్డుకు రూ.49.50 లక్షలు, 8వ వార్డుకు రూ.20 లక్షలు, 22వ వార్డుకు రూ.30 లక్షలు, 24వ వార్డుకు రూ.40 లక్షలు, 23వ వార్డుకు రూ.30 లక్షలు, 45వ వార్డుకు రూ.49 లక్షలు, 46వ వార్డుకు రూ.40 లక్షలు 48వ వార్డుకు రూ.48 లక్షలను వివిధ అభివద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ తీర్మానాలను ఆమోదం తెలిపారు.

## గిరిజన జాతిని అంతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

- గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుంది



నంద్యాల ప్రతినిధి, జూన్ 24, మనం న్యూస్ : వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంట్లో ఆమోదం కోసం పంపిన తీర్మానాన్ని ఆమోదించకుండా చేయాలని, ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తిరస్కరించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కేంద్ర మంత్రిని కోరారు. శనివారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలకు విచ్చేసిన కమ్యూనికేషన్ కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహన్ కు రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ తో పాటు జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, బిజెపి ఎస్టీ సెల్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రామచంద్రనాయక్, జిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ నగేష్ నాయక్, ఇతర నాయకులు కలిసి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంపై కేంద్రం మాత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో రాజు నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విషయంపై తప్పుడు నిర్ణయం తీసుకున్నారని, ఈ నిర్ణయం వల్ల గిరిజనులు చాలా నష్టపోతారని భవిష్యత్తు భావి తరాలకు తీరని అన్యాయం జరుగుతుందని మంత్రికి వివరించారు. ఇది గిరిజనుల గొంతు కోసే తీర్మానమని, రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజన జాతిని అంతం చేసేందుకు కుట్ర పన్నూతున్నారని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయంలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి తీర్మానాన్ని తీసుకొచ్చారని అన్నారు ఈ విషయాన్ని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దష్టికి తీసుకెళ్లి గిరిజనులకు జరగబోయే అన్యాయం గురించి స్పష్టంగా వివరించాలని ప్రాదేయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని పార్లమెంట్లో ఆమోదించకుండా గట్టిగా కషి చేయాలని కోరారు.

# రేపు 'స్పందన' కార్యక్రమం

- జిల్లా కేంద్రంలోని సునయన ఆడిటోరియంలో, డివిజన్, మండల,
- మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజల నుండి వినతుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : ఈ నెల 26 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయ న ఆడిటోరియంలో ''స్పందన'' కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయా ల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుం దని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



కోసిగి, జూన్ 24, (మనం న్యూస్) : మండల పరిధిలోని గౌడగల్లు గ్రామానికి చెందిన కుమ్మరి ఈరన్న(38) అనే వ్యక్తి శనివారంనాడు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పూనుకోవడం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకుహా గత కొద్ది సంవత్సరాలుగా భార్య, పిల్లలనుహా వదిలేసి ఈరన్న బెంగళూరు లో కూలి పనులకు వెళ్తూ జీవనం సాగించేవాడు. అయితే గతహా కొద్ది రోజుల క్రితం బెంగళూరు నుండి సొంత గ్రామమైన గౌడగల్లుకు చేరుకోవడం జరిగింది. బెంగళూరు లో ఏమిజరిగిందో కాని అక్కడి నుండే చెయ్యి ఫ్యాక్షర్ అయి చేతికి కట్టుకట్టుకొని గ్రామానికి వచ్చినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. శనివారం నాడు ఇంటిదగ్గర పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న ఈరన్నను ఇరుగుపొరుగు వారు గుర్తించి వైద్యం కోసం వెంటనే కోసిగి ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు.

## రాయలసీమ జోనల్ చైర్మన్ గా బందెల రాజు



డోన్, జూన్ 24, (మనం న్యూస్) : రాయలసీమ జోనల్ చైర్మన్ బైబిల్ మిషన్ ఏఓ డాక్టర్ బందెల రాజు ను స్టేట్ ఫెలోషిప్ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా, స్థానిక మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న సమైక్య క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు పత్రికా సమావేశం లో రాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సమావేశము గడిచిన 22వ తేదీ రాజమహేంద్రవరంలో డాక్టర్ ప్రతాప్ సిన్హా కొమనాపల్లి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో బిషప్ డాక్టర్ డానియల్ పాల్, మేడిద జాన్సన్, డీఎస్‌వీఎస్ కుమార్ ల సమక్షంలో రాయలసీమ జోనల్ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కతజతలు తెలిపారు. తన మీద నమ్మకము ఉంచి ఈ బాధ్యత అందించిన, పెద్దలు బిషప్ డాక్టర్ డానియల్ పాల్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్టేట్ ఫెలోషిప్ కార్యవర్గముతో కలిసి కొనసాగిస్తానని సమైక్యంగా అన్ని జిల్లాల బిషప్లతో కలిసి పనిచేస్తానని ఏసుప్రభు సేవలో కొనసాగుతానని తెలిపారు. ఈ సమావేశంలో డోన్ మండల ఫెలోషిప్ మరియు డోన్ సమైక్య టీం. పాల్గొన్నారు.

## తూడుచర్ల గ్రామ రోడ్డు నిర్మాణానికై పోరాడతాం

- పంచాయతీ రాజ్ అధికారులు నిర్లక్ష్యం విడాలి: సీపీఐ



జూపాడుబంగ్లా, జూన్ 24, (మనం న్యూస్) : జూపాడుబంగ్లా మండలంలోని తుడిచర్ల గ్రామం నుండి పారుమంచాల వరకు దాదాపు 7 కిలోమీటర్ల పరిధిలో తారు రోడ్డు నిర్మాణానికి అధికారులు నిర్లక్ష్యంగా వహించడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్డు నిర్మాణానికి సిపిఐ దశలవారి పోరాటానికి సిద్ధపడుతుందని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. తుడిచెర్ల నుండి పారుమాంచాల వరకు రోడ్డు గుంతల మయం గా మారి ప్రజలకు వాహనాదారులకు రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది అన్నారు.వర్షం పడితే ఎక్కడ గుంతలు ఉన్నాయో కిందపడతామో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.. అధికారు లు ప్రజాప్రతినిధులు కార్లలో వచ్చి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రన్నారని రోడ్డు నిర్మాణానికి సిపిఐ పార్టీ దశల వారీగా పోరాటం చే స్తుందని తక్షణమే పంచాయతీరాజ్ అధికారులు నిర్లక్ష్యం వీడి రోడ్డు గుంతలు లేకుండా చూడాలని రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాహిదూదిన్, అహ మద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పందికోన గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం

పత్తికొండ, జూన్ 24, మనం న్యూస్ : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధిలోని, పత్తికొండ మండలం పందికోన గ్రామంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ రెండవ రోజు పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్తూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరని అడిగి తెలుసుకున్నారు. అవ్వ తాతలని ఆప్యాయంగా పలకరి స్తూ గ్రామంలో ముందుకు సాగారు. గ్రామంలో నెలకొన్న సిసి రోడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పిఆర్ ఏఈకి ఆదేశాలు జారీ చేశారు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల అధికారులు,మండల వైఎస్సార్ పార్టీ నాయకులు పందికొన గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కర్నూలు ట్రిపుల్ ఐటీని సందర్శించిన కేంద్రమంత్రి చౌహాన్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు సిటీ, జూన్ 24, (మనం న్యూస్) : నగర శివారులోని ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ ను కేంద్రమంత్రి దేవుసిన్ హా చౌహాన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సందర్శించారు.ఈ సందర్భంగా వారికి త్రిబుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డి వి ఎల్ ఎన్ సోమయాజులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి దేవుసిన్ హా చౌహాన్ త్రిబుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇన్స్టిట్యూట్ ఆవరణలో కేంద్రమంత్రి చౌహాన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ గురించి డైరెక్టర్ డి వి ఎల్ ఎన్ సోమయాజులు కేంద్ర మంత్రి చౌహాన్ కు, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వారు ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ ను పరిశీలించారు. ఇన్స్టిట్యూట్ కు సంబంధించిన ప్రతి విభాగాన్ని డైరెక్టర్ సోమయాజులు కేంద్రమంత్రి చౌహన్ , రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వివరించారు. ఇన్స్టిట్యూట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించిన కేంద్ర మంత్రి చౌహన్ ఇన్స్టిట్యూట్ నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తం చేశారు .కర్నూల్ ట్రిపుల్ ఐటీ లో ఉన్న కోర్సులను గురించి విద్యార్థుల సంఖ్యను గురించి ఈ సందర్భంగా డైరెక్టర్ సోమయాజులు వారికి వివరించారు. ఇన్స్టిట్యూట్లో ఇంతవరకు ఎంతమంది విద్యార్థులు చదివింది, ఎంతమంది ఉద్యోగాలు సంపాదించింది అన్ని వివరాలు కూడా ఆయన వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి దేవుసిన్హా చౌహన్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం అని వివరించారు .కర్నూల్ ట్రిపుల్ ఐటీ ప్రగతి నివేదికను తాను పరిశీలించానని, ఈ సంస్థ వేగంగా అభివద్ధి చెందుతుందని చెప్పారు .తాము గమనించిన 30 త్రిబుల్ ఐటీ ఇన్స్టిట్యూట్లో వన్ ఆఫ్ ది బెస్ట్ ఇన్స్టిట్యూట్ గా కర్నూల్ ట్రిపుల్ ఐటీ ని కేంద్ర మంత్రి అభివర్ణించారు. దేశంతో పాటు రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల అభివద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని తెలియజేశారు. కర్నూల్ లోని ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గౌరవాన్ని పెంచిందని వివరించారు .కర్నూల్ త్రిబుల్ ఐటీ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ప్రస్తుతం ఈ ఇన్స్టిట్యూట్లో 750 మంది విద్యార్థులు ఉన్నారని త్వరలో 1000 మందికి చేరుతారని కేంద్ర మంత్రి చౌహన్ అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి దేవుసిన్హా చౌహాన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,బిజెపి జిల్లా అధ్యక్షుడు రామస్వామి లను ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సోమయాజులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బందితోపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## ప్రాధాన్యత భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలి

- రెండవ దశలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయండి
- జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలి

నంద్యాల ప్రతినిధి, జూన్ 24, మనం న్యూస్ : నంద్యాల జిల్లాలో రెండవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని, నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సిఎస్ కార్యాలయం నుంచి స్పెషల్ సిఎస్, సీసీఎల్ఏ సాయి ప్రసాద్, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రెండవ దశ భూహక్కు, రీ సర్వే, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిలలో రెండవ దశ రీ సర్వే పకడ్బందీగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన దశల వారి ప్రక్రియలను ఆయా కాలపరిమితిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్ లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ ని ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ లో భాగంగా రెవిన్యూ రికార్డ్స్ మేరకు ప్రభుత్వ భూములను, ఎంజాయ్ మెంట్ మేరకు పట్టా ల్యాండ్ భూములను పక్కగా రీ సర్వే చేయాలన్నారు. మొదటి దశ రీసర్వేలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని రెండవ దశను పటిష్టంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వేలో భాగంగా ల్యాండ్ కన్వర్షన్, ఆధార్ సీడింగ్, ఫోటోలు మిస్ మ్యాచ్ అంశాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో హద్దురాళ్ల నాటే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాణ పనులు ఆగస్టు మాసాంతంలోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ ద్వారా మెటీరియల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, అర్హత ఉండి ఇంకా అందని ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకొని సచివాలయం వద్ద సంబంధిత అంశంపై టోకెన్ వచ్చేలా ఏర్పాటుచేసి ప్రజలకు పథకాల లబ్ది అందేలా కషి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో అధికారులందరూ సమన్వయంగా కషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఎడి హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి



ఓర్వకల్లు, జూన్ 24, (మనం న్యూస్) : వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున ఎరువుల దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులనే విక్రయించాలని విజిలెన్స్ సిఐ సునీల్ కుమార్ ఆదేశించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి పూజిత ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో విత్తన డీలర్లు, ఆర్బికే సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ మాట్లాడుతూ.. డీలర్లు ఎరువులు, విత్తన విక్రయాల్లో నిబంధనలను పాటించాలన్నారు. అక్రమాలకు పాల్పడి నాసిరకం, కల్తీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనే సమయంలో విధిగా రసీదు పొందాలని సూచించారు. ఆర్బికే సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎరువులు, విత్తనాలను సకాలంలో అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించే బాధ్యత సిబ్బందిదే అన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ఐ జయన్న, రూపస్‌రోనాల్డ్,మండలవ్యవసాయాధికారిసుధాకర్ పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే ఆర్థర్



జూపాడుబంగ్లా, జూన్ 24, (మనం న్యూస్) : మండల పరిధిలోని, మండ్లెమ్ గ్రామ సచివాలయం నందు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన మన నందికొట్కూరు, శాసనసభ్యులు తొగురు ఆర్థర్, అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం ను సందర్శించారు మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలందరికీ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పుట్టల కపమ్మ , గ్రామ వైసిపి నాయకులు, గుండ్రెడ్డి భాస్కర్ రెడ్డి, రామి రెడ్డి, సురేంద్ర రెడ్డి, మండల వైసీపీ నాయకులు జంగాల పెద్దన్న, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంటిగారి దిలీప్ రాజు జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు, సగినేల వెంకటరమణ నందికొట్కూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఉసేనయ్య, తూడిచర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, తంగడంచ ఉపసర్పంచ్ ఈదుల కరుణాకర్ రెడ్డి పారుమంచాల దేవ సహాయం, పోతులపాడు శివానందరెడ్డి, తర్తూరు హనుమంత రెడ్డి, మండల తహసిల్దార్ బి. పుల్లయ్య యాదవ్, ఇన్చార్జి మండల అభివద్ధి అధికారి సుబ్రహ్మణ్య శర్మ, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.



## సివిల్ రైట్స్ డే నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించండి

- డీఎస్పీకి వినతి పత్రం అందించిన దళిత సమాఖ్య, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ



హోళగుంద, జూన్ 24, మనం న్యూస్ : సివిల్ రైట్స్ డే నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఉషోదయ గ్రామీణ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస రెడ్డి, తాసిల్దార్ హుస్సేన్ సాబ్ కు వినతి పత్రం అందించినట్లు ఉషోదయ గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రెసిడెంట్ సి హెచ్ నాగరాజు దళిత సమాఖ్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్ లు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజు పౌర హక్కుల దినోత్సవం జరుపుకోవడం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు వారిని చైతన్య పరిచినట్లు అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అక్కడక్కడ ఘర్షణలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న చిన్న విషయాలకు ఘర్షణలకు దిగకుండా ఉండా లంటే జీవో, ఎంఎస్, నెంబర్128 అంటరానితనం అస్పృశ్యత, అత్యాచా రములపై పూర్తిగా అవగాహన కల్పించవలసిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు ఇప్పటినుండి ప్రతి గ్రామంలో నెల చివరి రో జు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని కోరారు. బాదిగ రామాంజనేయులు, ముగ్గ గోవిందు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు



మహానంది, జూన్ 24, మనం న్యూస్ : క్షేత్ర పరిధిలో మత్తుపదార్థాలు విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని మహానంది దేవస్థానం ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మహానంది దేవస్థానం కార్యాలయంలో చిరు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మహేశ్వర రెడ్డి, పాలకమండలి సభ్యుడు గంగి శెట్టి మల్లికార్జున లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతూ దేవస్థానం పరిధిలో గుట్కా, సిగరెట్లతో పాటు మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాపులో రేట్ల వివరాల బోర్డు ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కుర్చీలను ఏర్పాటు చేయకూడదని తెలిపారు. ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో అనుమతి తీసుకోవాలని కోరారు.గత రెండు రోజుల క్రితం చిరువ్యాపారస్తుల నుంచి స్వాధీనం చేసుకున్న దాదాపు 25 వేల రూపాయల సిగరెట్, బీడీలు, గుట్కా వంటి మత్తు పదార్థాలను షాపుల యజమానులు ఎదురగనే కాల్చివేయించారు. క్షేత్ర పరిధిలో మళ్ళీ ఇలాంటి మత్తు పదార్థాలను విక్రయి ంచబోమని వ్యాపారస్తులతో ప్రమాణం చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేంద్ర ప్ర సాద్, సూ పర్డెంట్ వెంకటేశ్వర్లు, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే



పత్తికొండ, జూన్ 24, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధి లోని మండల కేంద్రమైన మద్దికేర మండలంలోని పెరవలి గ్రామం లో వెలసిన శ్రీ రంగానాథ స్వామీ ఆలయం లో శనివారం రోజున నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమనికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. మద్దికేర మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పెరవలి రంగనాథ స్వామి నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా దస్తగిరి గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆలయ అభివద్ధికై ప్రభుత్వం నుంచి సి.జీ.ఎఫ్ కామన్ గుడ్ ఫండ్ గ్రాంట్ కింద 68 లక్షల రూపాయలు మంజూరు చేశామని, కంగాటి శ్రీదేవమ్మ తెలియజేశారు. ఆలయ అధికారులు టిటిడి మిని కళ్యాణ మండ పం, ఆరో వాటర్ ప్లాంట్ కావాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మతో విన్నపించగా, ఆరో వాటర్ ప్లాంట్‌కు మరియు టిటిడి మినీ కళ్యాణ మండపంకు ప్రతిపాద నలు సిద్ధం చేసి అనుమతులు వచ్చేందుకు కషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరవలి టెంపుల్ ఇన్స్పెక్టర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పెరవలి గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మద్దికెర మండల అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

